# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 207 | 02 ఆదివారం, ఆగస్టు 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

- తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక - సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ. 38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.



## క్షమాపణలు కాదు కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

ప్రధాని మోడీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే ప్రశ్నలు

న్యూఢిల్లీ,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి.

మిగతా 2లో



## పేపర్ లీకేజీ బిల్లుకు చట్టబద్ధత

పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. మిగతా 2లో

## డీలిమిటేషన్‌తో తమిళనాడుకు మోసం

ప్రజాస్వామిక హక్కులు దూరం చేసే యత్నం

విపక్షనేత రాహుల్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

నియోజకవర్గ పునర్విభజన బిల్లును కేంద్రం మరోసారి పార్లమెంటు ముందుకు తీసుకు రానుందన్న వార్తల నడుమ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌ను తమిళనాడు ప్రజాస్వామిక హక్కులను దూరం చేసే కుట్రగా అభివర్ణించారు. తమిళనాడును బలహీనపరిచేలా బిల్లును రూపొందించారని అన్నారు. ఈ బిల్లును వీగిపోయేలా చేయాలని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు పిలుపునిచ్చారు. బిల్లుకు మద్దతు ఇవ్వడమంటే తమిళనాడుకు ద్రోహం చేయడమేనని అన్నారు. తమిళనాడు వ్యక్తులు ఎవరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వకూడదని అన్నారు. ప్రతి వ్యక్తీ బిల్లును వ్యతిరేకించాలని అన్నారు. ప్రతి తమిళపార్టీ, జాతీయ పార్టీ బిల్లు వీగిపోయేలా చేయాలని కోరారు.

మిగతా 2లో




02

## ఉత్తరాంధ్ర ఇకపై ఉత్తమ ఆంధ్ర

భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ

ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం

మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

## స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే

చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య

దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక్ జాతీయ పురస్కారం అందచేత

02




## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

ఎన్నో వార్తలను వాటిదా వారేనే వెలుగు చూస్తున్నాయి

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



హైదరాబాద్,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది..

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన

పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్



తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతా ల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

## డిజిటల్ బాటలో వ్యవసాయ మార్కెట్లు

వ్యవసాయ మార్కెట్లలో పూర్తి డిజిటలీకరణ..

మార్కెట్ కమిటీల ఆటోమేషన్‌కు ఆదేశాలు..

కొనుగోళ్లు, లావాదేవీలన్నీ డిజిటల్ విధానంలోనే

సౌర విద్యుత్ వ్యవస్థలు, పత్తి కొనుగోళ్ల

కోహెడ పండ్ల మార్కెట్ పనులు వేగవంతం చేయాలి

అధికారులకు మంత్రి తుమ్మల సూచనలు

హైదరాబాద్,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖను పూర్తిస్థాయిలో డిజిటలీకరించి పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, మార్కెట్ యార్డుల అభివృద్ధిపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 206 మార్కెట్ కమిటీలను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు, టెండర్ ప్రక్రియలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి, సెప్టెంబర్ నుంచి అమలు ప్రారంభించాలని సూచించారు.

మిగతా 2లో



## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

నీళ్లు మళ్లించే ఎపి కుట్రలు వేగమయ్యాయి

టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ



హైదరాబాద్,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు.

మిగతా 2లో

## తల్లి పాలే శిశువుకు తొలి టీకా

తల్లిపాల శ్రేష్టతను గుర్తించాలి

ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి

అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



హైదరాబాద్,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించాలి.. తొలి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలని మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి తల్లి, ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాముఖ్యతను చేరవేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

## ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్

హేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారు

కష్టాల్లో ఉన్న ఎపిని ఆదుకున్న ప్రధాని మోడీ

పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును కాపాడిన ప్రధాని

ఉత్తరాంధ్ర దిశ మారబోతోందని చంద్రబాబు వెల్లడి

విజయనగరం, ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్



భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్క లొచ్చాయని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యానించారు.

మిగతా 2లో

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్

మొదటిపేజీ తరువాయి

కష్టాల్లో ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని కొనియాడారు. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి ప్రధాని అండగా నిలిచారని ఉద్ఘాటించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును మోదీ కాపాడారని ప్రశంసించారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీని పునర్‌నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. చేస్తున్నామని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని కొందరు హేళన చేశారని సీఎం విమర్శించారు. అవహేళన చేసినవారు అడ్రస్ లేకుండా పోయారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికామని ఉద్ఘాటించారు. గూగుల్, స్టీల్ కంపెనీలతోపాటు చాలా సంస్థలు వచ్చాయని వివరించారు. ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతున్నాయని వెల్లడించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయని వివరించారు. ఉత్తరాంధ్రలో అన్నిరకాల వనరులు ఉన్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇక్కడికే ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# క్షమాపణలు కాదు... కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీనిబిజీస ఓజీనిబిజీస ÷ఔసనీబి৷బబి). తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

మొదటిపేజీ తరువాయి

# డీలిమిటేషన్‌తో తమిళనాడుకు మోసం

ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలోని పరిణామాల నేపథ్యంలో పార్లమెంటులో ఎన్డీయే బలం పెరిగిందన్న వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం మరోసారి మహిళా రిజర్వేషన్, నియోజకవర్గ పునర్ విభజన బిల్లులను పాస్ చేయించుకునేందుకు ప్రయత్నించవచ్చన్న కామెంట్స్ వినిపించాయి. ఇటీవల కాంగ్రెస్‌తో విభేదాల నేపథ్యంలో డీఎంకే కూడా బిల్లు విషయంలో మెత్తబడే అవకాశం ఉందన్న వార్తలు వచ్చాయి. ఈ విషయమై ఇటీవల డీఎంకే నేత టీకేఎస్ ఈలంగోవన్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌తో పునర్ విభజనకు లంకె పెట్టి బిల్లు పాస్ చేయించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ విషయంలో పలు పార్టీలు రకరకాల సూచనలు ఇచ్చాయని, అయితే, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల సీట్లపై ప్రభావం పడకూడదని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పేపర్ లీకేజీ బిల్లుకు చట్టబద్ధత

దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026' పేరుతో రూపొందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనంతరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెంటనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ప్రభుత్వం.

# ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలి

### ప్రత్యేక కార్యాచరణ అవసరం - రైతులను చైతన్యపరచడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1

: జిల్లాలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ఒప్పించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తక్కువ నీటితో అధిక లాభదాయకమైన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి మండలంలో గత ఏడాది సాగైన పంటలు, ఈ ఏడాది సాగు ప్రతిపాదనలు, ఆరుతడి పంటల విస్తీర్ణంపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. కందులు, పెసలు, సన్‌ఫ్లవర్, కూరగాయలు, పూల సాగు, పప్పుధాన్యాలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచేలా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల వారీగా ఆరుతడి, ప్రత్యామ్నాయ, సేంద్రీయ పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, డీఆర్‌డీఓ, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర

- ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం...
- 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం
- అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది
- మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం
- 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం
- భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ

భోగాపురం, ఆగస్టు 1 నేషనలిస్ట్ వాయిస్

ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు

మొదటిపేజీ తరువాయి

మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ. 6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ. 2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార?గోదావరి అనుసంధానం కూడా చేపడతామని




వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

# స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

ముంబై,ఆగస్ట్1 నేషనలిస్ట్ వాయిస్

ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలంటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు లోక్‌మాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక్ పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు.

# ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

మొదటిపేజీ తరువాయి

ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో పూడిక వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుండడాన్ని గుర్తించి, ప్రాజెక్ట్ పూడికతీతకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ నుండి సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామన్నారు. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని రైతులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీరు నింపకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. సాంకేతిక లోపాలు, డిజైన్ వైఫల్యాల వల్ల దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణ విషయంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న శాస్త్రీయ చర్యలను సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా ఏకీభవించిందని వివరించారు.

# లోకమాన్య బాల గంగాధర్ తిలక్ సేవలు చిరస్మరణీయం!! ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి



భారత స్వాతంత్ర్య సమరంలో ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించి, స్వరాజ్య సాధనకు జీవితాంతం పోరాడిన మహనీయుడు లోకమాన్య బాల గంగాధర్ తిలక్ సేవలు భారత జాతి ఎన్నటికీ మరువలేనివని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. లోకమాన్య బాల గంగాధర్ తిలక్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు "స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాధించుకొని తీరుతాను" అనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమానికి నూతన స్ఫూర్తిని నింపిన మహోన్నత నాయకుడు తిలక్ అని కొనియాడారు. దేశభక్తి, ధైర్యం, త్యాగం, జాతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఆయన భావజాలం తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ఆశయాలను ప్రతి భారతీయుడు స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయడం ద్వారా వారికి నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

# తల్లి పాలే శిశువుకు తొలి టీకా

మొదటిపేజీ తరువాయి

తల్లి పాలు ప్రతి శిశువుకు తొలి హక్కు, ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ పోషకాహారమని మంత్రి పేర్కొన్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు తొలి రోగనిరోధక టీకాలా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు తల్లిపాలను కొనసాగించడం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని మంత్రి చెప్పారు. తల్లి పాల వారోత్సవాలను కేవలం అధికారిక కార్యక్రమాలుగా కాకుండా ప్రజల్లో చైతన్యం కలిగించే ఉద్యమంగా నిర్వహించాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, గ్రామాలు, వార్డుల్లో అవగాహన సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి తల్లిపాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సూపర్వైజర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల లోపు శిశువుల తల్లులు, రెండేళ్ల లోపు పిల్లల తల్లులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వాలని మంత్రి సూచించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ శాస్త్రీయ అవగాహన కల్పించాలని, కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని కోరారు. ప్రసవం జరిగిన ప్రతి ఆసుపత్రిలో పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. తల్లి పాల ప్రోత్సాహంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రం తల్లి శిశు ఆరోగ్యానికి మార్గదర్శక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. పోషకాహార లోపం లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన జీవితానికి తల్లి పాలే బలమైన పునాది అని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# డిజిటల్ బాటలో వ్యవసాయ మార్కెట్లు

ప్రతి మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, గేట్ ఎంట్రీ,ఎగ్జిట్ వ్యవస్థలను ఒకే డిజిటల్ ఎలాట్‌ఫారంపై అనుసంధానం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖలో అమలవుతున్న నంబర్ ప్లేట్ స్కానింగ్ విధానాన్ని మార్కెట్ యార్డుల్లోనూ అమలు చేసి, వాహనాల ప్రవేశం, నిష్క్రమణ, తూకం, కొనుగోలు లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో నమోదు అయ్యేలా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలని సూచించారు. ఇకపై మార్కెటింగ్ శాఖలో జరిగే అన్ని కొనుగోళ్లు పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. రానున్న పత్తి కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు సన్నద్ధత అవసరమని మంత్రి పేర్కొన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సంబంధిత అధికారులతో ఆగస్టు తొలి లేదా రెండో వారంలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. గతంలో గుర్తించిన లోపాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం పూర్తిగా రైతులకే అందేలా చూడాలని సూచించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వచ్చే నెలలోగా ఫీజిబిలిటీ నివేదికలు సేకరించి, సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించి నవంబర్ నాటికి అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెటింగ్ శాఖలో కొనసాగుతున్న అన్ని ఇంజినీరింగ్ పనులకు స్పష్టమైన గడువులు నిర్ణయించి, ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే పనులను ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలకు అప్పగించి వేగవంతం చేయాలని సూచించారు. కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ డిజైన్లను వచ్చే వారంలో ఖరారు చేసి, ముఖ్యమంత్రి అనుమతితో వచ్చే నెలలో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మార్కెటింగ్ శాఖలో ఇంజినీరింగ్, పరిపాలన విభాగాల్లో ఉన్న సిబ్బంది కొరతను గుర్తించి అదనపు పోస్టుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ డైరెక్టర్‌కు మంత్రి ఆదేశించారు.

# ఆగస్టు 6 నుండి 14 వరకు జిల్లా వ్యాప్తంగా జరుగు ప్రచార యాత్రను జయప్రదం చేయండి - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన తెలియజేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా జరుగు ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ కరీంనగర్ నగర కౌన్సిల్ సమావేశం న్యాలపట్ల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు పర్యాయాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని,ఎన్నికలకు ముందు దేశ అభివృద్ధి,ఉపాధి అవకాశాలు,ప్రజా సంక్షేమం, సుపరిపాలన అందిస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు పరచడం లేదని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరల బారాన్ని ప్రజలపై వేస్తుందని,దేశంలో ద్రవ్యోల్బణం కూడా ప్రజలపై మోయలేని భారంగా మారుతుందని,పెరుగుతున్న ధరలకనుగుణంగా ప్రజల ఆదాయం పెరగడం లేదని, రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోవడం మూలంగా యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారని,వారి భవిష్యత్తు అనిచ్చితితో మిగిలిపోతుందనే భయాందోళనకు గురవుతున్నారన్నారు.బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడానికి రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, మహిళా రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని,ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలని,కార్మిక హక్కులను,చట్టాలను పరిరక్షించాలని,దళిత, ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలని,బ్యాలెట్ పేపర్ పద్ధతిలో



ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనే ప్రధాన డిమాండ్ లతో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రచార యాత్ర నిర్వహిస్తుందని, ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార యాత్ర జరగనుందని ఆ యాత్రను విజయవంతం చేయడానికి సిపిఐ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున కదలి రావాలని పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశములో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ, కొట్టె అంజలి,కసిబోజుల సంతోష్ చారి,సాయవేణి రాయమల్లు,చెంచల మురళి,బాకం ఆంజనేయులు,నగునూరి రమేష్,చిందం మల్లయ్య,కాల్వ కొమురయ్య, టీ.రాజు తదితరులు పాల్గొన్నారు .

# బట్టకాల్చి మీద వేస్తానంటే ఊరుకునే ప్రసక్తే లేదు

- అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవలందిస్తున్నాం
- యూఐడీఎఫ్ నిధుల టెండర్లతో మాకు సంబంధమే లేదు
- టెండర్ల వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది
- అవినీతి బురదలో కూరుకుపోయిన వాళ్లే బురద చల్లుతుంటే చూస్తూ ఊరుకోవాలా?
- అట్లాంటి వారికి లీగల్ నోటీసులు ఇవ్వండి
- క్షమాపణ చెప్పకపోతే కోర్టుకీడ్చండి
- తప్పుడు కూతలు కూసే వారికి చెంప చెళ్లుమనేలా చర్యలుండాలి
- మేయర్, డిప్యూటీ మేయర్లకు బండి సంజయ్ ఆదేశం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

"గత పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, అరాచకాలతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను భ్రష్టు పట్టించిన నాయకులే మనకు అవినీతి మరకలు అంటించాలని చూస్తున్నారు. మనకు సంబంధం లేని విషయంలోనూ బట్ట కాల్చి మీదేస్తున్నారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన పనిలేదు. అట్లాంటి వాళ్లను ఉపేక్షించాల్సిన అవసరమే లేదు. వెంటనే లీగల్ నోటీసులు పంపండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకోండి" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంగనర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులను ఆదేశించారు. యూఐడీఎఫ్ నిధులకు సంబంధించిన టెండర్ల వ్యవహారంలో తమకు ఏ మాత్రం సంబంధం లేదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని చెప్పారు. అయినప్పటికీ కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే తమపై అవినీతి బురద చల్లాలని చూస్తున్నారని చెప్పారు. అట్లాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈరోజు కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో యూఐడీఎఫ్ నిధుల అంశం, టెండర్ల వ్యవహారంపై చర్చించారు. ఈ విషయంలో తమకు సంబంధం లేనప్పటికీ పదేపదే బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తూ కావాలని బీజేపీ ప్రతిష్టను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని కొలగాని, సునీల్ రావు బండిసంజయ్ ద్రుష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి స్పందిస్తూ "యూఐడీఎఫ్ నిధుల టెండర్ల వ్యవహారం మనకు ఏమాత్రం సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది. ఆ టెండర్లో మనకు సంబంధమేంటి? కావాలనే బట్టకాల్చి మీదేయాలనుకుంటున్నారు. గతంలో మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన వాళ్లు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయి, ప్రతి పనికీ లంచాలకు అలవాటుపడ్డారు. ఇతరుల మీద కూడా అట్లాంటి బురద చల్లాలనుకుంటున్నారు. వాళ్లను ఉపేక్షించొద్దు. వెంటనే లీగల్ నోటీసులివ్వండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలకు సిద్ధం కండి"అని సూచించారు. బీఆర్ఎస్ అవినీతి, అరాచక పాలనతో విసిగిపోయిన కరీంనగర్ కార్పొరేషన్ ప్రజలు బీజేపీని గెలిపించారని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అవినీతికి తావులేని విధంగా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుంటే ఓర్వలేకపోతున్నారని తెలిపారు. "తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడకూదన్నదే మా విధానం. అదే సమయంలో నోటికి వచ్చినట్లు వాగుతూ అబద్దాలను ప్రచారం చేస్తూ ఏ తప్పు చేయకపోయినా మాపై అవినీతి బురద చల్లేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అట్లాంటి వారిపై చట్ట, న్యాయపరమైన చర్యలకూ వెనుకాడబోం. యూఐడీఎఫ్ నిధులకు సంబంధించి నిర్వహించిన టెండర్లతో మాకు సంబంధమే లేదు. ఇందులో ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అయినా మాపై అవినీతి ఆరోపణలు చేస్తూ మా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారు. తక్షణమే వారికి లీగల్ నోటీసులివ్వండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయమైన చర్యలకు సిద్ధం కండి."అని మేయర్, డిప్యూటీ మేయర్ లకు స్పష్టం చేశారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

పాఠశాల స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రత, సంక్షేమాన్ని నిర్ధారించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎస్. శివకుమార్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు "మిషన్ బాల సురక్ష, శిక్షా, న్యాయ2026" కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని 'న్యాయ సేవా సదన్'లో పాఠశాలల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియామకమైన ఉపాధ్యాయులకు ఒకరోజు ప్రత్యేక అవగాహన (సెన్సిటైజేషన్) శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉండే ఉపాధ్యాయులు, పిల్లల్లో వచ్చే మార్పులను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించగలరని అన్నారు. బాలలపై వేధింపులు, లైంగిక దాడులు (పోక్సో చట్టం), బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక అన్యాయాల నివారణకు ఉపాధ్యాయులు చట్టపరమైన అవగాహన కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలల్లో భయరహిత, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కే. రాణి ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ సమన్వయంతో జరిగిన ఈ శిక్షణలో వివిధ రకాల చట్టాలపై న్యాయమూర్తులు, నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. బాలలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలు, బాలల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సంబంధిత శాఖలతో




(పోలీస్, ఉమెన్ & చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ లైన్ 1098) సమన్వయం చేసుకుంటూ తీసుకోవాల్సిన విధివిధానాలను ఉపాధ్యాయులకు క్షుణ్ణంగా వివరించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి డి. వెంకటేష్, ఏసిబి కోర్ట్ జడ్జి నామ సంతోష్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, రిసోర్స్ పర్సన్ లు, డిప్యూటీ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కే. ప్రసాద్, రఫీ, గాలిపల్లి నాగేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారిని సరస్వతి, ఏ. కిరణ్ కుమార్, ఏ. సంతోష్ కుమార్, ఏ. స్వప్న, పర్వీన్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, పెరుక రంగయ్యలు వివిధ అంశాలపై అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేయబడిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లైన ఉపాధ్యాయులు న్యాయాధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# యాపట్ల, దేదినేనిపల్లిలో మృతుల కుటుంబాలను పరామర్శించిన

## కొల్లాపూర్ బిజెపి నాయకులు ఎల్లేని సుధాకర్ రావు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామానికి చెందిన తిప్పరాజు బక్కయ్య, దేదినేనిపల్లి గ్రామానికి చెందిన కొండల్ రావు మరణవార్త తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, మీ బాధలో నేను కూడా భాగస్వామినే ధైర్యంగా ఉండండి. ఈ కష్టకాలాన్ని ఎదుర్కొనేందుకు నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను అని భరోసా కల్పించారు. ప్రజల సంతోషాల్లోనే కాదు వారి కన్నీటి క్షణాల్లోనూ తోడుగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అనే భావనతో ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావించే నాయకుడు ఎల్లేని సుధాకర్ రావు భగవంతుడు మృతుల ఆత్మలకు శాంతిని ప్రసాదించి, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.



# NDPS కేసులో ఇద్దరు నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

రాయికల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన Crime No. 233/2023 (NDPS Act) కేసులో గౌరవనీయ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, జగిత్యాల శ్రీమతి సునీత రవీంద్రారెడ్డి గారు తీర్పు వెలువరించారు. 31-10-2023న రైకల్ మండలం అలీపూర్ గ్రామ శివారులో వాహనాల తనిఖీల సందర్భంగా నిందితులు ా1 బోదాసు సతీష్ కుమార్ మరియు ా2 బెక్కం రేవంత్ వద్ద నుండి మొత్తం 1.560 కిలోల డ్రై గంజాయి, ఒక హోండా యాక్టివా ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని చీణూా చట్టం కింద కేసు నమోదు చేశారు.విచారణ అనంతరం గౌరవ న్యాయస్థానం ఇద్దరు నిందితులు నేరం చేసినట్లు నిర్ధారించి, ప్రతి ఒక్కరికి 7 (ఏడు) సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించింది.ఈ కేసులో:తీర్పు వెలువరించిన న్యాయమూర్తి: గౌరవనీయులైన శ్రీమతి సునీత రవీంద్రారెడ్డి గారు, ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, జగిత్యాల.ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అధికారి: అప్పటి రాయికల్ ఎస్ఐ టి. అజయ్ గారు.దర్యాప్తు అధికారి: అప్పటి జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ గారు.ప్రభుత్వ అభియోగ పక్ష న్యాయవాది (ూూా): బిట్ల నరసయ్య గారు.కోర్టు విధులు నిర్వహించిన అధికారులు: ఎస్ఐ శ్రీకాంత్ గారు, రాజు నాయక్ గారు, నరేష్ గారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, కోర్టులో బలమైన సాక్ష్యాధారాలను సమర్పించి కేసును విజయవంతంగా నడిపిన దర్యాప్తు అధికారి, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అధికారి, ప్రభుత్వ అభియోగ పక్ష న్యాయవాది, కోర్టు విధులు నిర్వహించిన అధికారులు మరియు కేసులో సహకరించిన పోలీసు సిబ్బందిని జిల్లా పోలీసు శాఖ అభి నందించింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగంపై జగిత్యాల జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# విబిజీ రామ్ జీ జెపిసి పెన్ డౌన్ నిరసనకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధం లేదు

## -ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**రాయికల్, 01 ఆగస్టు (మన నేషనలిస్ట్)**

విబిజీ రామ్ జీ పథకంలో పనిచేస్తున్న ఏపివో, ఈసీ, టిఏ,సివో ఉద్యోగస్తులు ప్రకటించిన రోజువారి పెన్ డౌన్ నిరసన కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని రాయికల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు స్పష్టం చేశారు.ఈ మేరకు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో బింగి చిరంజీవి కి శనివారం వినతి పత్రం అందజేశారు.రాయికల్ లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు, జలసిరి పనులు,ఫారం పాండ్లు,ఇంకుడు గుంతల నిర్మాణం వంటి కీలకమైన పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్నారని తెలిపారు.అందువల్ల పెన్ డౌన్ నిరసనలో తాము పాల్గొనడం లేదని, విధులను యథావిధిగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కనికరపు లక్ష్మణ్, మహమ్మద్ నసీర్, తిరుపతి, బైరి శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ మండలం లో కలెక్టర్ ఆకస్మిక తనికీ

## గడువు లోపు పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**రాయికల్, ఆగస్టు 01(మన నేషనలిస్ట్)**

రాయికల్ మండలం లోని పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శనివారం రోజున ఆకస్మికంగా తనికి చేశారు. మండలం లోని ఆలూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం రాజా నగర్ లోని కల్వర్ట్, వీరాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని, నిర్మాణాలన్నీ నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఆగస్టు 31 లోగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఆర్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లిలోని ఎస్ఆర్ స్కూల్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక పండుగైన 'బోనాల'ను విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంతో, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రాంగణం మొత్తం ఆకుపచ్చని తెరలతో, రంగురంగుల బెలూన్లతో పండుగ వాతావరణం నెలకొంది. సాంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు నెత్తిన బోనాలు (అలంకరించిన కుండలు) పెట్టుకుని ఊరేగింపుగా వచ్చారు. వేప ఆకులు, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించిన బోనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో, బోనాల పాటలతో అలరించారు. పోతురాజుల వేషధారణ, డప్పు చప్పుళ్లు వేడుకలకు అదనపు హంగులను జోడించాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పండుగ ప్రాముఖ్యతను, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మరియు పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులలో సాంస్కృతిక విలువలను పెంపొందించడానికి, మన సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించడానికి ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మన పండుగలు, ఆచారాల గురించి కూడా తెలుసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా, అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బూత్ లెవెల్ ఏజెంట్లకు అభినందనలు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు**



శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏ ఐ సి సి ఆదేశానుసారం టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు సంబంధిత శాసనసభ సభ్యుల ఆమోదంతో నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ తేదీ 24-06-2026 మొదలైన నాటి నుండి సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేశారని జిల్లాలో మొత్తం1460 బూత్ లకు ఈనాటికి 677 బూత్ లలో 100 శాతం,544 బూత్ లలో 95 శాతం,158 బూత్ లలో 90 శాతం నమోదు పూర్తి అయిందని క్షేత్ర స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లకు, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లకు,నాయకులకు అధికారులతో సమన్వయంతో పనిచేసిన అందరికి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అదే విధంగా మధిర నియోజకవర్గ శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,పాలేరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఖమ్మం నియోజకవర్గ శాసనసభ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయిదయానంద్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతాభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా ఆగష్టు 10 వ తేదీ వరకు గడువు పెంచినందున అన్ని బూత్ లలో 100 శాతం పూర్తి చేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లను, బూత్ లెవెల్ సూపర్ వైజర్,నాయకులను కోరారు.

# లబ్ధి దారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన దీపక్ చౌదరి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు**



ఖమ్మం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు, ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, అలాగే చెక్కులను ఇంటి వద్దకే వచ్చి అందించిన ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు. నాగండ్ల దీపక్ చౌదరి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా

- మరిన్ని నిధులు తీసుకొస్తా...
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- 48వ డివిజన్ లో రూ.కోటి, 19వ డివిజన్ లో రూ.97 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి
- మొగ్దుంపూర్ లో మహిళా శక్తి ధరణి గ్రామైఖ్య సంఘ భవనాన్ని, సీసీరోడ్లు, డ్రెయిన్ ను ప్రారంభించిన బండి సంజయ్
- శంకుస్థాపనలు...ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బండి సంజయ్ బిజీ బిజీ...

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**






కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గల్లీ గల్లీని అభివృద్ధి చేస్తానని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం 9 గంటలకు తన నివాసం వద్దకు వచ్చిన సందర్శకులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ ఆ తరువాత 10.30 గంటలకు స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 48వ డివిజన్ లోని విద్యానగర్ కురుమవాడలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తోపాటు స్థానిక కార్పొరేటర్ కర్ర పద్మ అనిల్ తో కలిసి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ నిధుల్లో రూ.80 లక్షలు యూఐడీఎఫ్ నిధులు కాగా, మిగిలిన రూ.20 లక్షలు మున్సిపల్ సాధారణ ఫండ్ కు సంబంధించినవి. అనంతరం 19వ డివిజన్ లోని రేకుర్తి ముదిరాజ్ కాలనీకి వెళ్లిన కేంద్ర మంత్రి రూ.40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అట్లాగే లక్ష్మీ నరసింహ కాలనీలో రూ.57 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడి నుండి మొగ్దుంపూర్ వెళ్లిన కేంద్ర మంత్రి రూ.10 లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మహిళాశక్తి ధరణి గ్రామైఖ్య సంఘ భవనాన్ని స్థానిక సర్పంచ్ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అట్లాగే రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ ను ప్రారంభించారు. అంతకుముందు చింతకుంట వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అంబేద్కర్ భవన్ సమీపంలో నిర్వహించిన "వన మహోత్సవం-2026"లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు అధికారులతోపాటు మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి స్వయంగా మొక్కలను నాటారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, అధికారులు సైతం మొక్కలు నాటారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ కార్పొరేషన్ లోని ప్రతి గల్లీగల్లీని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ముఖ్యంగా అభివృద్ధికి అంతగా నోచుకోని నగర శివారు గ్రామాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అందుకోసం కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం. ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలెప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్. వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది. శరవేగంగా పనులు జరుగుతున్నాయి. తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మార బోతున్నాయి. కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం. స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తాం, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ (మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం. అభివృద్ధిలో తెలంగాణలోనే కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు సుందర నగరంగా మార్చబోతున్నాం. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తనకు ఓట్లేసి గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయ శక్తులా క్రుషి చేస్తున్నా. అందుకోసం నా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.22 వేల కోట్లు నిధులు ఖర్చు పెట్టిన. పలు అభివృద్ధి పనులు చేసిన. త్వరలోనే వివిధ కేంద్ర పథకాల కింద మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నా.

# ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలు

## యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

అచ్చంపేట పట్టణంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు పుల్లారెడ్డి స్వీట్స్ ఒకరికొకరు పంచుకొని ఆటో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నాము ప్రతి కార్మికుడు ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఆటో కార్మికులు ఐక్యమత్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాలుపంచుకున్న యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ కాజ మియా వెంకటేష్ ముస్తాక్ బురాన్ అషు ఉస్మాన్ శ్రీనివాసాచారి జహంగీర్ చందు నిరంజన్ చౌకత్ చాంద్ అఖిల్ శంకర్ శ్రీను అజ్జు కాజా మియా అజ్జు లక్ష్మయ్య శివ షబ్బీర్ అక్బర్ హరి సింగ్ అశోక్ అన్వర్




# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వెలివిరిసిన స్నేహబంధం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1:**






స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తరగతి లోని తమ మిత్రుల చేతికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి, మిఠాయిలు తిని పించి తమ స్నేహ బంధాన్ని చాటిచెప్పారు. చిన్నప్పటి నుండి తరగతిలో తమతో పాటు చదువు కుంటూ ప్రతి తరగతిలో తమతో మైత్రి బంధాన్ని పంచుకుంటున్న తమ మిత్రులతో సరదాగా, హుషారుగా గడిపారు. ఫ్రెండ్షిప్ డే వేడుకలతో పాఠశాలలో ఉత్సాహం, ఆనందం వెల్లి విరి సింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ స్నేహ బంధానికి సరి హద్దులు లేవని, వర్గ, ప్రాంతీయాలకు అతీతంగా స్నేహబంధం గౌరవం ఎల్లప్పుడూ వెల్లి విరుస్తున్నదని పేర్కొన్నారు. చిన్నప్పుడు ఏర్పడే స్నేహబంధం జీవితాంతం,కలకాలం వెల్లి విరుస్తుందని తెలియజేశారు. పురాణాల కాలం నుండి ఏఐ కాలం వరకు స్నేహబంధం విలువలు పదిలంగా ఉంటున్నాయని, ఇది స్నేహబంధం గొప్పతనాన్ని చాటి చెబుతున్నదని తెలిపారు. తమ పాఠశాలలో మైత్రి బంధం విలువను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి భాగస్వామ్యులయ్యేలా ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అండగా నిలబడడమే యూత్ ఫర్ సేవ లక్ష్యం

## కందుకూర్ గర్ల్స్ హైస్కూల్లో పేద విద్యార్థులకు బ్యాగులు నోటు బుక్ ల పంపిణీ

కందుకూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు యూత్ ఫర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు నోట్ బుక్ లు పంపిణీ చేశారు శనివారం నాడు పాఠశాల ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ సంస్థ ముఖ్య నాయకులుశ్రీకాంత్ కానిస్టేబుల్ ప్రవీణ్ అనిల్ అభిలాష్ ల ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేయగా కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎస్ కవిత అధ్యక్షత వహించగా సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు కె గోపాల్ సమన్వయం చేయగా ఉపాధ్యాయులు మంజులతా లక్ష్మీదేవి చంద్రకళలు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవ నేత శ్రీకాంత్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చదువుపరంగా సౌకర్యాలు కల్పిస్తూ వారికి అండదండలుగా నిలవడానికి ప్రయత్నం చేస్తున్నామని పర్యావరణ పరిరక్షణ మరియు విద్యార్థులకు విద్యాపరమైన ప్రోత్సాహం హాస్పిటల్ లలో పేద రోగులకు సహాయం చేయడం తదితర లక్ష్యాలతో పనిచేస్తున్నామని నేషనల్ మీన్స్ కం మెరిట్ (ఎన్ ఎం ఎం ఎస్) ఎగ్జామ్ కొరకు స్టడీ మెటీరియల్ ఎనిమిదో తరగతి విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా సరఫరా చేస్తున్నామని ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు సమాజానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు పాఠశాలలో పదకొండు మంది తల్లి తండ్రి లేని నిరుపేద విద్యార్థులకు బ్యాగులు నోటుబుక్కులు కంపాక్స్ బాక్సులు ఈ సందర్భంగా పంపిణీ చేయడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ కవిత వారికి కృతజ్ఞతలు తెలిపారు



# ఫన్ పేరుతో ర్యాగింగ్ చేస్తే జైలు బాటే

## - ర్యాగింగ్, డ్రగ్స్, బాల్యవివాహాలకు దూరంగా ఉండాలి - సీనియర్లు భయపెట్టొద్దు జూనియర్లకు అండగా నిలవండి

## - మణుగూరు జేఎంఎఫ్‌సీ మెజిస్ట్రేట్ కంబపు సూరిరెడ్డి

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 01, పినపాక ప్రతినిధి.**

మణుగూరు : ఫన్ పేరుతో చేసే ర్యాగింగ్ సరదా కాదని, అది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ (ఎంఎల్ఎస్ఏ) చైర్మన్ కంబపు సూరిరెడ్డి అన్నారు. మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు పరిధిలోని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలనే ఉద్దేశంతోనే ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ర్యాగింగ్ అనేది కేవలం సరదా కోసం చేసే చర్య కాదని, ఎదుటివారిని మానసికంగా, శారీరకంగా బాధించే చర్య అని, అందువల్ల అది చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల సంరక్షణ, పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణ నుంచి తొలిసారిగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కళాశాల జీవితంలోకి అడుగుపెట్టే విద్యార్థులు ఒక్కసారిగా స్వేచ్ఛ లభించిన భావనకు లోనవుతారని అన్నారు. ఆ వయస్సులో పూర్తిస్థాయి మానసిక పరిపక్వత ఉండదని, భావోద్వేగాలకు, స్నేహితుల ప్రభావానికి సులభంగా లోనై తాము చేస్తున్నది తప్పు అనే అవగాహన లేకుండానే నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. క్షణికావేశంలో తీసుకునే ఒక తప్పు నిర్ణయం జీవితాంతం బంగారు భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ప్రతి సీనియర్ విద్యార్థి తాను కూడా ఒకప్పుడు జూనియర్‌గా కళాశాలలో అడుగుపెట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. జూనియర్లను భయపెట్టడం, అవమానించడం లాంటి చర్యలకు పాల్పడకుండా వారికి సోదరులు, సోదరీమణుల్లా అండగా నిలిచి మార్గనిర్దేశనం చేయాలని కోరారు. గౌరవం అనేది బెదిరించి లేదా భయపెట్టి పొందేది కాదని, మంచి వ్యక్తిత్వం, సత్ప్రవర్తనతో సంపాదించుకునేదేనని విద్యార్థులకు హితవు పలికారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులతో పాటు ప్రాథమిక విధులను కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు, వాటి వినియోగం లేదా విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే కళాశాల ప్రిన్సిపాల్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. అలాగే బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసిన వెంటనే సంబంధిత శాఖలకు సమాచారం అందించాలని సూచించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలకు పాల్పడినా, వాటికి సహకరించినా క్రిమినల్ కేసుల్లో చిక్కుకుని భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మణుగూరు సీఐ పాటి నాగబాబు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థి దశలోని బాధ్యతలను గుర్తించి క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని 'బీ పాజిటివ్' దృక్పథంతో కృషి చేయాలని, చట్టాలను గౌరవించే ఆదర్శ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు కృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరంకి పద్మావతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాశ్, న్యాయవాదులు కందిమల్ల నరసింహారావు, విజయ్, సావిత్రి, అంకం సర్వేశ్వరరావు, పోషం భాస్కర్, వాసవి, అధ్యాపకులు ఎం.డి. ఖుర్షీద్, నస్రీన్ కౌసర్, గీత, ఎంఎల్ఎస్ఏ కోఆర్డినేటర్ రవీందర్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కోనేరు సంస్థనాగర్ కర్నూల్ లో బాలల అక్రమ రవాణాపై నిర్ణయాత్మక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించింది

**నాగర్ కర్నూల్:ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం సందర్భంగా,నాగర్ కర్నూల్ లో పనిచేస్తున్న స్థానిక బాలల హక్కుల సంస్థ కోనేరు సంస్థ, న్యూఢిల్లీలో ప్రారంభించిన దేశవ్యాప్త "బాలల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం"లో భాగంగా, బాలల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఒక నిర్ణయాత్మక ప్రచారాన్ని ప్రకటించింది. ప్రభుత్వం, స్థానిక పరిపాలన మరియు బాల సంక్షేమ సంఘాలతో కలిసి పనిచేస్తూ జిల్లాను పిల్లలకు సురక్షితంగా మార్చడానికి కట్టుబడి ఉన్నామని సంస్థ తెలిపింది. ప్రచారంలో భాగంగా, జిల్లా అంతటా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదే సమయంలో, బలహీన మరియు వెనుకబడిన కుటుంబాలను గుర్తించి, పిల్లలు పాఠశాలలో ఉండి అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల నుండి రక్షించబడేలాప్రభుత్వ సంక్షేమ పథకాల అనుసంధానిస్తారు. అదనంగా, గుర్తించిన అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు ఉంటాయి."బాలల హక్కులు, అవకాశాలు మరియు అభివృద్ధిని నిర్ధారించడం" అనే అంశంపై న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన నాలుగు రోజుల జాతీయ సంప్రదింపుల సమయంలో "బాలల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం" ప్రారంభించబడింది. జీబర్ =అస్త్రష్ట్రం టశీతీ జష్ట్రఱశ్రీ్‌నతీవఖ (జీ=జ) ఆధ్వర్యంలో పిల్లల హక్కులను కాపాడటానికి పనిచేస్తున్న 250 కి పైగా పౌర సంఘాల నెట్‌వర్క్ కింద భారతదేశంలోని 782 జిల్లాల నుండి భాగస్వామి సంస్థల ప్రతినిధులు ఈ సంప్రదింపుల్లో పాల్గొన్నారు. కోనేరు సంస్థ కూడా జీబర్ =అస్త్రష్ట్రం టశీతీ జష్ట్రఱశ్రీ్‌నతీవఖ భాగస్వామి సంస్థ. పిల్లలపై జరిగే నేరాలకు వ్యతిరేకంగా ప్రపంచంలోనే అతిపెద్ద చట్టపరమైన జోక్య కార్యక్రమాన్ని జీ=జ నిర్వహిస్తుంది. దాని భాగస్వామి సంస్థల సమిష్టి కృషి ద్వారా, ఏప్రిల్ 2023 నుండి డిసెంబర్ 2025 వరకు భారతదేశం అంతటా 1,22,516 మంది పిల్లలను అక్రమ రవాణా నుండి రక్షించారు. ఇది సమన్వయ చట్టపరమైన చర్య మరియు సంఘం ఆధారిత జోక్యాల ప్రభావాన్ని చూపుతుంది.సంప్రదింపులను ప్రారంభిస్తూ, మహిళా మరియు శిశు అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ బాలల రక్షణ దేశంలోని అత్యంత సవాలుగా ఉన్న బాధ్యతలలో ఒకటిగా అభివర్ణించారు మరియు దోపిడీ నుండి పిల్లలను రక్షించడంలో పౌర సంఘాల పనిని ప్రశంసించారు."ఒక్క పిల్లవాడి జీవితాన్ని కాపాడటం కూడా అత్యంత గొప్ప పనులలో ఒకటి. చాలా మంది యువతులు అక్రమ రవాణాకు బలైపోయి తిరిగి ఇంటికి చేరలేకపోతున్నారు. ఈ పిల్లలు ఎవరైనా తమను రక్షిస్తారని ఎదురుచూస్తున్నారు. లైంగిక దోపిడీ నుండి వారిని రక్షించే పౌర సంఘాల స్వచ్ఛంద సేవకులు దేవదూతలకు ఏ మాత్రం తీసిపోరు" అని ఆమె అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోనేరు సంస్థ డైరెక్టర్ ఎం. ఎ. సలీంగారు, భారతదేశంలో పిల్లలకు అతిపెద్ద ముప్పులలో ఒకటిగా బాలల అక్రమ రవాణా కొనసాగుతోందని అన్నారు. "ఇది ఒక విషాద వాస్తవం. సగటున ప్రతిరోజు ఆరుగురు పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారు, ఐదుగురు పిల్లలు బలవంతంగా కార్మికంలోకి నెట్టబడుతున్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం ప్రతి గంటకు 11 మంది పిల్లలు కనిపించకుండా పోతున్నారు, వారిలో గణనీయమైన నిష్పత్తి అక్రమ రవాణాకు బలవుతున్నారు" అని తెలిపారు. ఆయుధాలు, డ్రగ్స్ అక్రమ రవాణా తర్వాత






ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృత నేరం మనుషుల అక్రమ రవాణా. మహిళలు, పిల్లలే దీనికి ప్రధాన లక్ష్యాలు. అక్రమార్కులు వాణిజ్య లైంగిక దోపిడీ, బంధిత కార్మికం ద్వారా లాభాలు పొందుతున్నారు. "అసంఘటిత రంగంలో బాల కార్మికం కూడా అక్రమ రవాణాలో అత్యంత దారుణమైన రూపాల్లో ఒకటి" అని తెలిపారు.డైరెక్టర్ గారు, అక్రమార్కులు తరచుగా బయటి వాళ్ళు కాదు, స్థానిక సమాజాల్లో తెలిసిన వ్యక్తులే అని నొక్కి చెప్పారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాల నుండి ఉద్యోగం, విద్య లేదా మెరుగైన జీవితం అని అబద్ధపు హామీలు ఇచ్చి పిల్లలను లొంగదీసుకుని, ఆ తర్వాత వారిని లైంగిక దోపిడీకి లేదా బంధిత కార్మికానికి నెట్టేస్తున్నారు."మా దృష్టి అక్రమ రవాణాను నిరోధించడం, రక్షించబడిన పిల్లలకు చట్టపరమైన సహాయం అందించడం, అక్రమార్కులను శిక్షించడం. ప్రభుత్వం మరియు జిల్లా పరిపాలనతో కలిసి, మేము బలహీన కుటుంబాలను గుర్తించి, పిల్లలు చదువు కొనసాగించి అక్రమార్కుల నుండి సురక్షితంగా ఉండేలా సామాజిక రక్షణ పథకాలతో అనుసంధానిస్తాము. అదే సమయంలో, అక్రమ రవాణా నుండి రక్షించబడిన పిల్లలకు సమగ్ర పునరావాసం అందించి, వారిని సమాజంలోకి విజయవంతంగా తిరిగి సమైక్యపరిచేలా కృషి చేస్తాము" అని తెలిపారు.

# నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యం వద్దు

## సమస్యలపై పెద్దకొత్తపల్లి మండల బీజేపీ ఆకస్మిక తనిఖీ"

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ శ్రీ ఎల్లేని సుధాకర్ రావు గారి ఆదేశాల మేరకు పెద్దకొత్తపల్లి మండల బీజేపీ దకొత్తపల్లి. అధ్యక్షులు దేశమోని పరుశురాముడు గారి ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బీజేపీ నాయకులు సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సుమారు 215 మంది నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కళాశాలలో తగినన్ని తరగతి గదులు లేకపోవడం, ప్రయోగశాలలకు అవసరమైన పరికరాల కొరత, విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ లేకపోవడం, మరుగుదొడ్ల కొరత, అలాగే ఎం పి హెచ్ డబ్ల్యు లేడీ టీచర్ లేకపోవడం వంటి " సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం . సరైంది కాదని వారు హెచ్చరించారు.



# సేవాభావమే సమాజానికి ఆదర్శం!

## - అన్ని దానాలకన్న అన్నదానం మిన్న

## - మాజీ జెడ్పిటిసి అయిల రమేష్

**సుల్తానాబాద్ ఆగస్టు-01 నేషనలిస్ట్ వాయిస్**

అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తాటి పెల్లి భూపతి పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా తాటిపల్లి భూపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, శివనాత్రి ప్రసాద్ ,రమేష్ , జర్నలిస్టులు కత్తర్ల చందర్, ముంజ శ్రీనివాస్, పెగడ మధు, బోయిరి అశోక్, స్నేహితులు నందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..




# అంగన్వాడి టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లాలోని పలు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 60 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 20, హుజురాబాద్ లో 16, కరీంనగర్ రూరల్ పరిధిలో 16, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో 8 అంగన్వాడి టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు ఆన్లైన్లో మాత్రమే స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హత ఉన్న మహిళలు మాత్రమే పోస్టులకు అర్హులని, అభ్యర్థి సంబంధిత అంగన్వాడి కేంద్రం పరిధిలోని గ్రామపంచాయతీ, పట్టణాలు, నగరంలో అయితే వార్డు/ డివిజన్ లో స్థానికురాలు అయి ఉండాలని తెలిపారు. 01.07.2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాలు లోపు మహిళలు అర్హులని తెలిపారు. ఖాళీల వివరాలు, ఎంపిక ప్రక్రియ, రిజర్వేషన్ తదితర వివరాల కోసం https://wdcw.tg.nic.in వెబ్ సైట్ ను సందర్శించాలని, ఈ వెబ్సైట్ ద్వారానే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

# సియం రేవంతన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్రంలోని 436 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలి అని ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఈరోజు ఒకటవ తేదీన జీతాలు విడుదల చేసిన శు భ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గెస్ట్ లెక్చరర్స్ సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడ్ మాట్లాడుతూ గత పదేండ్ల పాలనలో మూడు నెలలకు, ఆరు నెలలకు ,సంవత్సరానికి జీతాలు తీసుకుని అనేక ఇబ్బందులు పడ్డాం. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగస్తులు అందరు సమానమే అనే భావనతో ఉద్యోగులందరని సంతోషకరంగా ఉంచాలని ఒకే లక్ష్యంతో గెస్ట్ లెక్చరర్స్ కు కూడా ఒకటవ తేదీన జీతాలు చెల్లించడం చాలా సంతోషదాయకం అన్నారు. ఇందుకు సహకరించిన గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అదే విధంగా గెస్ట్ లెక్చరర్స్ అందరికి ఉద్యోగ భద్రత కల్పించి చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఒక ప్రకటనలో సదానందం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# అప్పుడే పుట్టిన శిశువులకు ముర్రుపాలే అమృతం

## - ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. మహేష్ రెడ్డి

**సిద్దిపేట నేషనలిస్ట్ వాయిస్**




అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించడం ఎంతో శ్రేయస్కరమని చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు, శిశు రక్ష చిల్డ్రన్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ....నేటి నుండి వారం రోజులపాటు తల్లిపాలపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిన్నపిల్లలకు డబ్బాపాలకంటే తల్లిపాలు ఇవ్వడం ద్వారా, వారిలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 1992 నుండి ఆగస్టు మొదటి వారాన్ని తల్లిపాల వారోత్సవాలుగా జరుపుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈ వారంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాఠశాలల్లో తల్లిపాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

## - 9వ వార్డులో డ్రైనేజీ నిర్మాణం ప్రారంభం - ప్రజల సమస్యకు వెంటనే స్పందించిన - సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్

**సుల్తానాబాద్ ఆగస్టు-01 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని తొమ్మిదవ వార్డులో చాలా కాలంగా డ్రైనేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమల బెడద, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు గ్రామ సర్పంచ్ ఓగుల పూజా రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల విజ్ఞప్తిని స్వీకరించిన సర్పంచ్ వెంటనే స్పందించి వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి రాయమల్లు, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యుడు శ్రీపతి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..



# త్రివేణిలో వెల్లివిరిసిన స్నేహ బంధం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1:**






విద్యార్థుల్లో స్నేహం, సహకారం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో త్రివేణి స్కూల్స్, ఖమ్మం శాఖలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్,వైస్ ప్రిన్సిపాల్స్ ముస్తఫా, స్వప్న ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని విద్యార్థులను ఉత్సాహపరచగా, విద్యార్థులు కూడా ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, "స్నేహం అనేది జీవితాన్ని సార్థకం చేసే గొప్ప బంధం. మంచి స్నేహితులు మనలోని ప్రతిభను వెలికితీసి, మంచి వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడతారు" అని అన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు, ఉన్నత విలువలు కలిగిన స్నేహితులను ఎంచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, పాఠశాల జీవితంలో ఏర్పడే స్నేహబంధాలు జీవితాంతం మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పరస్పర సహకారం, నమ్మకం, ప్రేమ, గౌరవంతో కూడిన స్నేహమే నిజమైన స్నేహమని, ప్రతి విద్యార్థి అలాంటి స్నేహాన్ని పెంపొందించుకోవాలని అలాగే ట్రూ ఫ్రెండ్షిప్ - ఫాల్స్ ఫ్రెండ్షిప్ మధ్య బేధం తెలుసుకుని స్నేహబంధం కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు స్నేహం ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి, ఉపాధ్యాయులు చదివిన కవితలు, పాడిన పాటలు ఆస్వాదిస్తూ, కేరింతలతో ఫ్రెండ్షిప్ బాండ్స్ కట్టుకొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేత చైతన్య మహాసభను జయప్రదం చేయండి

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 01**

ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డులోని పద్మశాలి భవన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి చేనేత మహాసభను జయప్రదం చేయాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపురం గ్రామంలో చేనేత చైతన్య మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో 17 మంది పద్మశాలి మున్సిపల్ చైర్మన్ లను, కౌన్సిలర్లు కార్పొరేటర్లకు, నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కమలాకర్, మేయర్ కొనగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్, దూలం వెంకటరమణ, రాజ్యసభ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, రిటైర్డ్ ఐఏఎస్ పి చిరంజీవిలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. పద్మశాలి ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు, వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, బడుగు రమేష్, సిల్క్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మహేశ్వరం అశోక్, చేనేత నాయకులు కైరం కొండ నందు, కొంగరి నరసింహ, గంజి అశోక్, చిందం ఉమాకాంతం, తదితరులు పాల్గొన్నారు.



# అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

## బైరు రామకృష్ణ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం

ఆగస్టు 01



అమరుల యాధిలో పేరుతో నిర్వహిస్తున్న గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సోషల్ మీడియా కన్వీనర్ బైరు రామకృష్ణ గౌడ్ సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి గీత వృత్తి అని వ సందర్భంగా గుర్తు చేశారు. ఆగస్టు 2 నుండి 18 వరకు మానుకోట నుండి ట్యాంక్ బండ్ వరకు గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని యాత్ర వాల్ పోస్టర్ను సోషల్ మీడియా వేదికగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆగస్టు 9న రామన్నపేటకు చేరుకొనున్న బస్సు యాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలకాలని మరియు తదనంతరం భువనగిరిలో జరిగే సభకు యాదాద్రి భువనగిరి జిల్లా గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గీత వృత్తిలో ప్రమాదానికి గురై మంజూరైన ఎక్స్ గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని గీత కార్మికులకు బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని గీత సంఘం భవనాలు మంజూరు చేయాలని పించన్ 4000 రూపాయలకు పెంచాలని కోరారు. ట్యాంకు బండి పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని

# వడ్డేమాన్ లో శ్రీశనేశ్వర స్వామికి వైభవంగా తిలతైల అభిషేక పూజలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాడ మాసం క్రిష్ణ పక్షంనాడు తదియ,చవితి శనివారం దైవనక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య వైభవంగా జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి. సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.



# నాలుగు దశాబ్దాల కార్మిక ప్రస్థానానికి ఘన ముగింపు

- సేవతో చరిత్ర సృష్టించిన యూనియన్ నాయకుడు కూరపాటి శ్రీనివాసరావు...
- పదవీ విరమణ కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకత్వం...
- సేవ, సమర్థత, స్ఫూర్తికి ప్రతిరూపమైన శీనన్నకు భావోద్వేగ వీడ్కోలు

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 01, పినపాక ప్రతినిధి.

నాయకులు ఎందరో వస్తుంటారు పోతుంటారు కానీ తమ ఆలోచనలతో, ఆచరణతో, సేవా తత్వంతో తరాల పాటు గుర్తుండిపోయే నాయకులు అరుదు. అలాంటి అరుదైన వ్యక్తిత్వమే హెచ్‌డబ్ల్యూపీఎం (ఎబొూవీ) ఉద్యోగి, సీనియర్ యూనియన్ నాయకుడు కూరపాటి శ్రీనివాసరావు.సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఆయన కేవలం ఉద్యోగిగా మాత్రమే కాకుండా, కార్మికుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. కార్మికుల సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, వాటికి చాకచక్యంగా పరిష్కార మార్గాలు చూపడంలో ఆయన ప్రదర్శించిన నైపుణ్యం అనేక మందికి ఆదర్శంగా నిలిచింది.శీనన్న ఉన్నాడు మనకు భయం లేదు అనే నమ్మకం కార్మికుల్లో ఏర్పడటమే ఆయన నాయకత్వానికి నిదర్శనం. ఏ సమస్య వచ్చినా చాణక్యుడిలా ఆలోచించి, చర్చల ద్వారా పరిష్కారానికి దారి చూపడం ఆయన ప్రత్యేకత. పదవిని అధికారం కోసం కాకుండా బాధ్యతగా భావించి, చేపట్టిన ప్రతి బాధ్యతకు నూటికి నూరు శాతం న్యాయం చేశారు.ఆయన ఆలోచనలు ఎప్పుడూ కాలానుగుణంగా ఉండేవి. లోకల్ నుంచి గ్లోబల్ వరకు ఏ అంశంపైనా అవగాహనతో స్పందించే విశాల దృక్పథం ఆయన సొంతం. నవ్యతను ఆహ్వానిస్తూ, అభివృద్ధి వైపు కార్మిక సంఘాన్ని ముందుకు నడిపించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక స్థానం లభించింది.వ్యక్తిగత జీవితంలోనూ ఆయన ఆదర్శప్రాయమే, తన కుమార్తెలకు ఉన్నత విద్య అందించి, ఉన్నత స్థాయికి చేర్చడం ద్వారా కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన తండ్రిగా కూడా అందరి ప్రశంసలు అందుకున్నారు. నేడు ఉద్యోగ జీవితం నుంచి పదవీ విరమణ చేస్తున్న శీనన్నకు వీడ్కోలు పలుకుతున్న వేళ, ఆయన వీడేది కేవలం ఉద్యోగాన్నే, కానీ కార్మికుల హృదయాల్లో సంపాదించుకున్న స్థానం మాత్రం శాశ్వతం. ఆయన చూపిన మార్గం, అందించిన స్ఫూర్తి, చేసిన సేవలు రానున్న తరాల యూనియన్ నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తాయి. "పదవి ముగిసినా ప్రజల మనసుల్లో మీ సేవలకు పదవీ విరమణ లేదు. మీరు నిర్మించిన విశ్వాసం, మీరు నిలబెట్టిన విలువలు, మీరు చూపిన నాయకత్వం చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. మీ పదవీ విరమణ జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకుంటూ శీనన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు.



# 13వ వార్డు సందర్శించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్, ఆగస్టు-01నేషనలిస్ట్ వాయిస్

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల పదమూడవ వార్డును మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ శుక్రవారం,క్షేత్రస్థాయిలో సందర్శించి వార్డులో నెలకొన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలించారు. అలాగే అరెపల్లిలో ఉన్న ఎంపీపీ ఎస్ మండల ప్రజా పరిషత్ పాఠశాలను, వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి తో పాటు మున్సిపల్ సిబ్బందితో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలల్లోని విద్యా వాతవరణం మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు కాలువలు, రోడ్ల పరిస్థితి, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ ప్రకారం ప్రతిరోజు పోషకాహారం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అందులో భాగంగా అందించే ఆహార పదార్థాలను తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా మురుగు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, రోడ్లపై గుంతలను పూడ్చడం, తాగునీటి సరఫరాను నిరంతరాయంగా అందించడం, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడడం వంటి అంశాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి రోజు చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. దోమల నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీ చేపట్టాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ కాలువలను వెంటనే శుభ్రపరచి నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ విధానాన్ని వినియోగించాలని, పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, మున్సిపాలిటీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.వార్డులో విద్యుత్ స్తంభాలకు అమర్చిన వీధి దీపాల పరిస్థితిని పరిశీలించిన కమిషనర్, పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు






తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ వార్డు పర్యటనలో మున్సిపల్ కమిషనర్ తో పాటు, కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమేష్, జవాన్, వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం

## సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తాం... - డా,, భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1

కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన వెలుగుమట్ల మిగిలిన భూదాన బాధితులందరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ గారు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా బుధాన భూమిలో నివాసముంటున్న ప్రజల ఇల్లు కూల్చడం అత్యంత అమానుషం ఇది రాజ్యాంగ విరుద్ధం.. కూల్చినవాడి కులం కూల్చి వేయబడ్డవాడి కులం వేరు కనుకనే ఈ దుర్మార్గం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలి.. ప్రభుత్వం తక్షణమే మేల్కొని మిగతా బాధితులందరికీ కూడా వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి లేనియెడల రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని.. మా ఎంపీలతో పార్లమెంట్లో వెలుగుమట్ల అంశాన్ని లేవనెత్తి ఖమ్మం ఎంపీ రెడ్డి ని నిలదీస్తాము అన్నారు.. రాష్ట్రపతి గారిని స్వయంగా కలిసి ఇలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కూల్చిన అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే సస్పెండ్ చేసి కూల్చిన వారి ఇల్లు ఖరీదులను వీరి వద్దనే రికవరీ చేసేదాకా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని అన్నారు.. మరో గౌరవ అతిథి జస్టిస్ చంద్ర కుమార్. మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేసి మేము పరిశీలించగా ఇది కొందరు భూ బకాసురులు స్వాధీనం చేసుకునేందుకే అధికారులను బ్లాక్ మెయిల్ చేసి ఈ కుట్రకు పూనుకున్నారు.. ఇప్పటికే బాధితులకు మద్దతుగా లీగల్ గా నేను మద్దతు ఇస్తూ వస్తున్నాను కానీ మిగతా బాధితులకు ఆ వెలుగుమట్లలోనే ఇల్లు నుంచి ఇవ్వకపోతే అందరిపై హైకోర్టులో కేసులు వేస్తాము.. సుప్రీంకోర్టు దాకా ఈ విషయాన్ని తీసుకువెళతాము ప్రత్యక్షంగా నేనే అమర నిరాహార దీక్షకు పూనుకుంటాను అన్నారు. మరో అతిధి పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు ఆవేదన చెంది భారీ మహాధర్నాను కొనసాగించి వెలుగుమట్లలోనే వారికి ఇల్లు వచ్చేదాకా అమర నిరాహార దీక్ష చేసిన డా, విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ బాధితులు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన మహాధర్నా ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి 311 ఇల్లు ఇచ్చిందని మిగిలిన వారికి తక్షణమే అదే వెలుగుమట్లలో నిర్మించి ఇవ్వాలని లేనియెడల బాధితులతో రేవంత్ రెడ్డి ఇంటిదాకా పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు. ఖమ్మంలో కొనసాగుతుంది కమ్మ కుల రాజకీయ ఆధిపత్యం అని దానికి ఆజ్య పోస్తుంది తుమ్మల నాగేశ్వరావు అని తన కులాన్ని ప్రేమగా చూడటం వారికి సౌకర్యాలు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విరుద్ధమన్నారు ఈ వెలుగుమట్ల ఘటన వారి కురత్వాన్ని వెలుగు చాటింది. ఇక వారి రాజకీయ సమాధికి పునాదులు పడ్డాయని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో నాయకత్వం వహిస్తున్న వారి సామాజిక వర్గాన్ని కలుపుకొని తుమ్మల నాగేశ్వరరావు ఈ పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు సిద్ధపడ్డాడు.. ఇది జిల్లా కాదు అని ఇది ఒక కమ్మ దేశమని... ఇక్కడ 90% గా ఉన్న దళిత బహుజనులు ఆత్మగౌరవం లేకుండా బ్రతుకుతున్నారని వెలుగుమట్ల ఘటన చెప్పకనే చెబుతుంది. 729 ఇల్లు కూర్చోమని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకొని 311మందికి వెలుగుమట్లలో మిగతా వారిని పక్కకు పెట్టగా ఆరు నెలల సుదీర్ఘ మా జేసి పోరాటం ద్వారా మిగతా వారి గోడ ఇల్లు ఇస్తామని కానీ వేరే ప్రాంతంలో ఇస్తామని చెప్పటం మరో కుట్రకు పూనుకున్నారని అర్థమవుతుంది కనుక తక్షణమే








వెలుగుమట్లలోనే మిగతా వారికి ఇల్లు ఇవ్వని ఎడల ఖమ్మంలో మరో భూకంపాన్ని చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల ముదిరాజ్ రాఘవేంద్ర, తెలంగాణ విఠల్, ప్రముఖ న్యాయవాది పంజాకుల లక్ష్మీనారాయణ, జేఏసీ ఖమ్మం జిల్లా నాయకత్వం, భూదాన బాధితులు, ఆయా ప్రజా సంఘాల నాయకత్వం హాజరైంది. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఖమ్మం జిల్లా కమిటీ

# అశ్వాపురం మండలంలో వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు01, పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: గోదావరి వరదల ఉధృతి నేపథ్యంలో అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజారా, రామచంద్రాపురం గ్రామాల్లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వరద ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వరద పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రామాల్లోని పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయక చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వరద బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కేజీబీవీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

## విద్యార్థినులకు నాణ్యమైన విద్య,మెరుగైన వసతులు అందేలా చూడాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు

నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా

బ్యూరో ఆగష్ట్ 01



యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం మోత్కూరు మండల కేంద్రంలో కేజీబీవీ కళాశాలను తనిఖీ చేసి. అదనపు కలెక్టర్. భాస్కరరావు విద్యార్థినులకు కల్పిస్తున్న మౌలిక వసతులు,విద్యాబోధన తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు.కళాశాలలోని స్టోర్ రూమ్‌ను, విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్యాబోధన, భోజన నాణ్యత, వసతులపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన,భోజనం, వసతులు,ఇతర సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థినులకు సూచించారు.అనంతరం మోత్కూర్ ఎంపిడిఓ కార్యాలయంలో పట్టణంలో తాగునీటి సరఫరా పరిస్థితి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మోత్కూర్ పెద్ద చెరువు కట్ట మరమ్మతుల కారణంగా మిషన్ భగీరథ నీరు రాకపోవడం పై ఆరా తీయగా గ్రిడ్ పైప్ లైన్ స్వల్పంగా దెబ్బతిన్న నేపథ్యంలో పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి చేయించడంతో ప్రస్తుతం నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. తాగునీటి సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ,సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సకాలంలో UDID కార్డులు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**సదరం కేంద్రాల పనితీరును కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్,**

**నల్లమల్ల చెంచుల కోసం ప్రత్యేక మొబైల్ క్యాంపులు,శ్రవణ లోపం ఉన్న దివ్యాంగుల పరీక్షలకు సౌండ్‌ప్రూఫ్ గది ఏర్పాటు చేయాలి,**

**అచ్చంపేట ఆస్పత్రిలో ప్రత్యేక సదరం క్యాంప్ ఏర్పాట్లు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా చేరేలా సదరం యూనిక్ డిసెబిలిటీ ఐడీ (ఖఱ×ఱ) కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ (రాజు-క్రా) సీఈవో దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు డిఆర్డిఎ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదరం సర్టిఫికెట్ల జారీపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆమె ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఖఱ×ఱ కార్డుల జారీ, సదరం కేంద్రాల పనితీరు, పెండింగ్ దరఖాస్తులు, వైద్య బోర్డుల సేవలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది అందుబాటు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ..... రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆధునిక సౌకర్యాలతో సదరం ఖఱ×ఱ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వ్యయం చేస్తోందని ఆమె తెలిపారు. ప్రతి కేంద్రంలో సేవలను వేగవంతం చేసేందుకు ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమిస్తున్నట్లు వెల్లడించారు. గత 75 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 27,839 మంది దివ్యాంగులకు ఖఱ×ఱ కార్డులు ఆమోదించడం జరిగిందని, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనాభా అధికంగా ఉన్న జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా అవసరమైతే రెండో సదరం ఖఱ×ఱ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్లు స్వయంగా సదరం కేంద్రాలను సందర్శించి అక్కడి సేవల నాణ్యత, వైద్య పరీక్షల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కార వేగం, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., జిల్లాలో ప్రతి అర్హులైన దివ్యాంగుడికి ఖఱ×ఱ కార్డు అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. సదరం క్యాంపు కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న లోటుపాట్లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఏ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.ప్రత్యేకంగా నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నల్లమల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక మొబైల్ సదరం (ఖఱ×ఱ) శిబిరాలను నిర్వహణతో పాటు అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిలో సదరం క్యాంపు ఏర్పాట్ల ప్రతిపాదనల సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు గిరిజనులు జిల్లా కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవడం కష్టసాధ్యమైన నేపథ్యంలో, వైద్య బృందాలు నేరుగా వారి గ్రామాలకు వెళ్లి అక్కడే దివ్యాంగులను గుర్తించడం, వైద్య పరీక్షలు నిర్వహించడం, అవసరమైన ధ్రువీకరణ పూర్తి చేయడం, ఖఱ×ఱ నమోదు ప్రక్రియను చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజల వద్దకే చేరాలన్న లక్ష్యంతో ఈ ప్రత్యేక మొబైల్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా శ్రవణ లోపం (హియరింగ్ ఇంపెయిర్మెంట్) ఉన్న దివ్యాంగులను శాస్త్రీయ పద్ధతిలో గుర్తించి వారికి ఖచ్చితమైన ధ్రువీకరణ అందించేందుకు నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన సౌండ్‌ప్రూఫ్ గదిని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాటు చేసే





గదిలో అత్యాధునిక ఆడియోమెట్రీ పరీక్షలు నిర్వహించడం ద్వారా వినికిడి లోపాన్ని కచ్చితంగా నిర్ధారించి, అర్హులైన వారికి త్వరితగతిన ఖఱ×ఱ కార్డులు జారీ చేయవచ్చని తెలిపారు. ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తే జిల్లాలోని శ్రవణ లోపం ఉన్న దివ్యాంగులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం ఉండాలని,దివ్యాంగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అన్ని సేవలను ఒకే వేదికపై వేగంగా అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, గిరిజన, దూర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ఖఱ×ఱ సదరం నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించి దివ్యాంగులను గుర్తించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు కూడా అదే నిబద్ధతతో పనిచేసి ఒక్క అర్హుడూ ప్రభుత్వ సేవలకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్డిఏ అదనపు పీడీ రాజేశ్వరి, డి ఆర్ డి ఏ అధికారులు, సదరం నిర్వహణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంటలో వనమహోత్సవంలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్ కోలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని చింతకుంట బుల్స్ మెన్ సెంట్రల్ వద్ద నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తో కలిసి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ మొక్కలు నాటారు ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ కుమార్ మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. క్లీన్ సిటీ గ్రీన్ సిటీ లక్ష్యంతో నగరాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని కరీంనగర్‌ను అందించేందుకు ప్రజలందరూ వనమహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (ఖ) పి హరి ప్రసాద్ , డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ నా సత్యనారాయణ , మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు , కార్పొరేటర్లు,ఆర్పీలు, మెప్మా సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు




# చేనేత చైతన్య మహాసభను జయప్రదం చేయండి

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 01**

ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డులోని పద్మశాలి భవన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి చేనేత మహాసభను జయప్రదం చేయాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపురం గ్రామంలో చేనేత చైతన్య మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో 17 మంది పద్మశాలి మున్సిపల్ చైర్మన్ లను, కౌన్సిలర్లు కార్పొరేటర్లకు, నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కమలాకర్, మేయర్ కొనగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్, దూలం వెంకటరమణ, రాజ్యసభ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, రిటైర్డ్ ఐపిఎస్ పి చిరంజీవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. పద్మశాలి ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు, వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, బదుగు రమేష్, సిల్క్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మహేశ్వరం అశోక్, చేనేత నాయకులు కైరం కొండ నందు, కొంగరి నరసింహ, గంజి అశోక్, చిందం ఉమాకాంతం, తదితరులు పాల్గొన్నారు.



# బాపు సాయి పేట గ్రామంలోని మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి

**కొనసాగుతోంది గ్రామ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫెరోజ్ పాషా**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావు సాపేట గ్రామంలోని సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫెరోజ్ పాషా ఆధ్వర్యంలో కంపోస్ట్ షెడ్ ఫినిషింగ్ పనులను పరిశీలించడం జరిగింది. అలాగే ప్రభుత్వ హై స్కూల్లో విండోస్ మరమ్మతు పనులు, ప్రైమరీ స్కూల్ వాష్‌రూమ్ రిపేర్ పనులు, హై స్కూల్ వాష్‌రూమ్ రిపేర్ పనులను పరిశీలించడం జరిగింది.గ్రామంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో ఏఈ అంజయ్య సార్, సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫెరోజ్ పాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. గ్రామాభివృద్ధికి మా అడుగులు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈ అంజయ్య సార్, సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫెరోజ్ పాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. గ్రామాభివృద్ధికి మా అడుగులు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. అని అన్నారు



# పెద్దతుప్ర గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ధ్యేయం

**- సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దిద్యాల జయమ్మ శ్రీనివాస్**

**- అంతం సుమలత రాజు యాదవ్**

**శంషాబాద్ . ఆగస్టు 1 . నేషనలిస్ట్ వాయిస్ .**

పెద్దతుప్ర గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన న్యాయమని శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అంతం సుమలత రాజు యాదవ్ పేర్కొన్నారు. 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల పనులలో భాగంగా శనివారం 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పనులను స్థానిక సర్పంచ్ అంతం సుమలత రాజు యాదవ్, ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల కు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రతిబస్తీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, వీధిదీపాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు . గ్రామ అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు సమకూర్చి రాజకీయాలకు అతీతంగా అన్ని బస్తీలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేష్ గౌడ్, గ్రామ పంచాయతీ సభ్యులు దిద్యాల నరేష్ కుమార్, నల్లోల అశోక్, మైల యాదయ్య, మైల విద్యాధరన్, బొద్దం ప్రవంతి శివకుమార్ , నల్లోల శృతి చెన్నకేశవ, బొగ్గుల సురేష్ గౌడ్, దిద్యాల సునీత రాజు, కేతావత్ లీలా బాయ్ శ్రీనివాస్, కారోబార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలి

## ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి

**శంషాబాద్. ఆగస్టు 1. నేషనలిస్ట్ వాయిస్ .**

ఈనెల 1వ తేదీ నుండి నుండి 7 వరకు జరుగు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గండిగూడ, ఘన్సీమియగూడ అంగన్వాడీ సెంటర్స్ లొ తల్లిపాలవారోత్సవాలను శనివారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి హాజరై మహిళలతో సమావేశమయ్యారు. పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రిపాలు తాగించటం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని ,తల్లిపాలు నవజాత శిశువుకు సంపూర్ణ ఆహారం, బిడ్డకు మొదటి టీకా అని తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ పోషణ, ఎదుగుదల లభిస్తాయని, తల్లిపాలు అందించడం వల్ల శిశువుతోపాటు,తల్లికి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు . మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏ ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వకూడదని వివరించారు. ఈ కార్యక్రమానికి ,అంగన్వాడీ టీచర్స్ జయ, ప్రభావతి ఆయా సుమలత గర్భిణీలు బాలింతలు పిల్లలు హాజరైనారు.



# ఇంటిలోని చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీ కాలువలో మూట కట్టి వేయవద్దు

**సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ యాద మారుతి**

**1 ఆగస్టు.**

ఇంటింటి చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలు మురుగునీటి కాలువలో వేయడం వలన మురుగునీరు ప్రవాహం నిలిచిపోయి పారిశుధ్య కార్మికులకు అధిక సమస్యలు ఏర్పడును మరియు దుర్గంధమైన వాసన నీరు నిల్వ ఉండడం వలన దోమలు ఈగలు వ్యాప్తి వలన కలరా మలేరియా డెంగ్యూ ప్రాణాంతక వ్యాధులు ప్రబలును ఇంటి వ్యర్థాలను తడి-పొడి చెత్తను వేరువేరుగా ఉంచాలి. ఇంటింటికి వచ్చే చెత్త బండ్లలోనే వ్యర్థాలు ఇవ్వాలి డ్రైనేజీలో వేయకూడదు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మున్సిపల్ నిబంధనలు ప్రజలందరు పాటించాలి.



# గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తాం

## గ్రామ సభలో సర్పంచ్ రమాదేవి రాజా

## అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ అందజేత

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1**

రఘునాథపాలెంమండలం వేపకుంట్ల గ్రామం. శనివారం గ్రామంలో గ్రామ సర్పంచ్ రమాదేవి రాజా. గ్రామసభ నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గ్రామ ప్రజలకు అడిగి తెలుసుకున్నారు అలాగే అంగన్వాడి కేంద్రానికి సర్పంచి. దాతగా అంగన్వాడి టీచర్లకు చిన్నపిల్లలకు వంటకు కావాల్సిన పప్పు కుక్కర్, ఫ్లిప్ మ్యాట్ అందజేశారు పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలో ఉన్నటువంటి గ్రామ పెద్దలను అంగన్వాడి టీచర్, మహిళ సహాయక పొదుపు సంఘాలను గ్రామ దీపికలను అలాగే రేషన్ డీలర్లు గ్రామంలో ఉన్నటువంటి మౌలిక వసతులు గ్రామ సర్పంచ్ తెలుసుకొని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఉప సర్పంచ్ అశ్విని, గ్రామ పెద్దలు రాజా,లేళ్ళ రాంబాబు, గ్రామ దీపిక లలిత, అంగన్వాడి టీచర్ సుమలత, నాగమణి, గ్రామసభ నిర్వహించడం జరిగింది పెద్దలు పాల్గొన్నారు



# వర్ల రామయ్య కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన మల్లెంపాటి అప్పారావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1**

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, వర్ల రామయ్య కి, వారికి జన్మదినం సందర్భంగా విజయవాడలోని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం లీగల్ సెల్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు రాయల కోటేశ్వరరావు, నామ ఉపేంద్ర, పరిటాల నాగార్జున యాదవ్. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ జెన్ జీ ఉద్యమం తరహాలో తెలంగాణలో రాజకీయ మార్పులు జరుగుతాయని అందుకు గాను చంద్రబాబు ప్రణాళిక రచిస్తున్నారని అన్నారు.



# శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ తంగళ్ళపల్లి లో ఘనంగా మెహంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1**

పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మైలాకును మెత్తగా నూరి కాళ్లకు మరియు చేతులకు పూయడం మూలంగా సూక్ష్మజీవుల భారీ నుండి కాపాడుకోవచ్చని చెప్పడం జరిగింది మరియు చర్మ రక్షణకు సౌందర్యానికి చాలా ఉపయోగపడుతుంది తర్వాత శరీరంలో ఉన్నటువంటి వేడిని తీసేసి చల్లగా ఉంచడానికి దోహదపడుతుంది మెహందీ ఆకును శుభకార్యములలో మరియు పెండ్లిలలో పెండ్లి రోజు కార్యక్రమంలో జన్మదిన కార్యక్రమంలో డిజైన్లు వేసుకుని ఆకర్షణగా తయారు కావడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది



# మండలాల వారీగా ఆరోగ్య సేవలు బలోపేతం చేయాలి : ఈఎల్వీ ఫౌండేషన్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఆగస్టు 1**







మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన,వైద్య సేవలకు సంబంధించిన వివరాలను వైద్యాధికారి మాస రాజును అడిగి తెలుసు కున్నారు.ఆయన మాట్లాడుతూ ఇకపై నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సౌకర్యాల కల్పనకు తమ ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా భాస్కర్ స్పష్టం చేశారు.

# దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో సున్నం ముకేశ్ ఆధ్వర్యంలో

**ఆదివాసి యువత పిలుపుమేరకు .నవోత్సవ కార్యక్రమ భాగంలో**

**మొదటి రోజున ఆదివాసి ఆత్మ గౌరవాన్ని చాటిచెపుతూ**

**.ప్రపంచ ఆదివాసి దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకోవడం జరిగింది**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 01.**

దుమ్మగూడెం అనంతరం ఏ వి ఎస్ పి జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర ప్రజా పంథా మండల కార్యదర్శి సాయన్న లు సంయుక్తంగా మాట్లాడుతూ పోడు సాగుదారులు అయినా ఆదివాసి రైతులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్న తీరును ఖండిస్తూ పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్య దాడులను ఆపాలని డిమాండ్ చేశారు అటవీ హక్కుల చట్ట ప్రకారం అటవీ ప్రాంతాలకు చెందిన నిరుపేద ఆదివాసి రైతులు సాగు చేసుకోవాలని ప్రభుత్వాలు చెబుతున్న ఫారెస్ట్ అధికారులు మాత్రం ఆదివాసీలపై అమానుషమైన దాడులు చేసి వారి పంటలను నాశనం చేయడం అనేది చాలా దుర్మార్గం అని నాయకులు అగ్రహించారు ఇటీవల రెండు రోజుల క్రితం గౌరారం గ్రామం చెందిన సన్నం భద్రమ్మ పోడు భూమిపై వేసిన పత్తి మొక్కలను ధ్వంసం చేసి పది సంవత్సరాల నుండి సాగు చేస్తున్న పోడు పట్టా కలిగిన ఆదివాసి మహిళ పోడు రైతును బెదిరించి ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు ఫారెస్ట్ అధికారులపై క్రిమినల్ కేసులు చేయాలని అదేవిధంగా అడవి అంతం కావడానికి కారకులు ముందు గల ఫారెస్ట్ అధికారులే అని గత 30 ఏళ్ల క్రితం ఆదివాసుల పై ఎటువంటి దాడులు ఉండేవి కావు మరి ఇప్పుడు ఎందుకు పదే పదే ఫారెస్ట్ అధికారులు పోడు దారుల పై దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు ఆదివాసుల వలన అడవి నాశనం అయిన దాఖలాలు లేవని ఇట్టి సంఘటనలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని ఆదివాసి పోడు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ విన్నవించడం అయినది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు



# పుట్టిన బిడ్డకు మొదటి టీకా తల్లిపాలు

## - బిడ్డకు తల్లిపాలు సంపూర్ణ ఆహారం

## - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

గర్భవతి ప్రసవించిన వెంటనే పుట్టిన బిడ్డకు ఒక గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వడం ఒక టీకా తో సమానం, బిడ్డకు ఆరు నెలల వరకు నీళ్ల విరోచనాలు , న్యూమోనియా తదితర అంటూ వ్యాధులు రాకుండా కాపాడుతాయి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ తెలిపారు.శనివారం నాడు ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గర్భవతులకు, బాలింతలకు అవగాహన సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. కృష్ణ మాట్లాడుతూ గర్భవతి ప్రశ్నించిన తర్వాత పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని, ఎట్టి పరిస్థితులు తేనే, చక్కెర,గ్లూకోస్ నీరు లాంటి ఇతర పానీయాలు ఇవ్వవద్దని, తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారం, మొదటి మూడు రోజుల తల్లిపాలలో ( ముర్రు పాలు) బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి దోహదపడుతుంది. బిడ్డ పుట్టిన 48 గంటల తర్వాత కొంతమంది పిల్లలు వచ్చే ఫిజిలాజికల్ జాండీస్ తీవ్రత తగ్గుతుంది. తల్లి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుంది, బిడ్డలు భద్రత భావం పెరుగుతుంది.బిడ్డకు మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, తల్లిపాలు ఇవ్వడం వలన బిడ్డకు భవిష్యత్తులో అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం బారిన పడకుండా నివసించగలుగుతాం,ఆరు నెలల తర్వాత అదరపు ఆహారాన్ని తల్లిపాలతో పాటు ప్రారంభించాలి. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి అండాశయ మరియు బ్రెస్ట్ క్యాన్సర్, ఎముకలు పేలుసు బారడం(ఆస్టియో పోరోసిస్) తదితర అనారోగ్య సమస్యల బారిన పడరు. తొందరగా బరువు తగ్గుతారు. ఆరు నెలల వరకు మళ్లీ గర్భం దాల్చకుండా గర్భం నిరోధకంగా ఉపయోగపడుతుంది అని డి ఎం హెచ్ ఓ గారు అవగాహన కలిగించారు. తదనంతరం జిజిహెచ్ గైనకాలజిస్ట్ డాక్టర్ సౌమ్య బాలింతల్లో పాలు బాగా రావడానికి




తీసుకోవలసిన ఆహారము, ఇంత పరిమాణము లో నీరు తీసుకోవాలో తదితర విషయాల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ రవి శంకర్, డాక్టర్ అజీజ్, పీడియాట్రిషన్ డాక్టర్ సిరాజుద్దీన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ సురేష్ బాబు, డాక్టర్ కె రవికుమార్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ సృజన, ఇంచార్జ్ సిడిపిఓ నాగర్ కర్నూల్ శోభారాణి, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేనయ్య, ఎపీ ఓ లు బాదం రాజేశ్వర్, కోట్రనిరంజన్, డివి ఎల్ ఎం కుమార్, దివ్య, సూపర్వైజర్ మరియమ్మ, ఏఎన్ఎం నర్సింగమ్మ, హెల్త్ అసిస్టెంట్ తాళ్ల యాదగిరి, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ టీచర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**పార్టీ ఎన్నికల పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు సూచనల మేరకు**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1**





పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ సమక్షంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల నాగేశ్వరరావు. అధ్యక్షతన మంగళగూడెం గ్రామ శాఖ సమావేశం జరిగింది.. ఈసమావేశంలో నూతన గ్రామ శాఖ ఎన్నిక జరిగింది. నూతన గ్రామశాఖ.అధ్యక్షులు గా తాటి సత్యనారాయణ . ఉపాధ్యక్షులు గా యండపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శి గా కాంపాటి. వెంకటేశ్వర్లు. ని.. మరియు.. కార్యవర్గ. సభ్యులు ను ఏకగ్రీవంగా ఎన్నికోవటం జరిగింది.. ఈకార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సుందర్ రామి రెడ్డి తెలుగు యువత.అధ్యక్షులు .సైధులు...శ్రీను.. ముఖ్య నాయకులు.. కార్యకర్తలు.. పాల్గొన్నారు...

# త్వరలో ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా విడుదల చేసే ఎస్సై కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఏజెన్సీలో 109 జీవో ప్రకారంగా భర్తీ చేయాలి జి ఎస్ పి డిమాండ్....?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 01.**




ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తున్నట్లు పత్రికలో వస్తున్నాయని. షెడ్యూల్ ప్రాంతం వేరు..మైదాన ప్రాంతం వేరుగా ప్రభుత్వం గుర్తించాలని. అలాకాకుండా రాష్ట్రవ్యాప్త యూనిట్ గా తీసుకుంటే షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్నటువంటి ఐ టి డి ఏ లు ఆదివాసి నిరుద్యోగులకు ఎస్సై కానిస్టేబుల్ పోస్టులకు ప్రత్యేక శిక్షణ నిర్వర్తించి తర్ఫీదు నివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . మైదాన ప్రాంత నిరుద్యోగులతో ఆదివాసి నిరుద్యోగులు పోటీ పడలేరని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటిడిఏ లకు నిధులు కేటాయిస్తున్న సందర్భంగా ఈ రాష్ట్ర మంత్రివర్యులు ఆదివాసి మహిళ సీతక్క మరియు ఆదివాసి ఎమ్మెల్యేలు రాష్ట్రంలో ఏజెన్సీ పరిధిలో ఉన్న ఐటిడిఏలు. ఆయా పరిధిలో గల నిరుద్యోగ యువతీ యువకులకు ఎస్ఐ కానిస్టేబుల్ పోస్టుల శిక్షణ కార్యక్రమం నిర్వహించుటకు ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ తో మాట్లాడి కృషి చేయాలని శనివారం నాడు ఒక ప్రకటనలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ కోరారు.

# టీ యు డబ్ల్యూ జే -(143) మండల నూతన కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ (చిన్నగూడూరు) ఆగస్ట్ 01, నేషనలిస్ట్ వాయిస్.**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్–143 చిన్న గూడూరు మండలం నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జే మండల కమిటీని జిల్లా కన్వీనర్ గుట్టయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షం ప్రకటించారు. మండల అధ్యక్షునిగా గాడిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గాడి పెల్లి న తీ ష్ , అం గో త్ చందులాల్, కోశాధికారి బానోతు శ్రీను, సహాయ కార్యదర్శి శ్రీరామ్ సాంబయ్య, కమిటీ సభ్యులు భూపతి కాశయ్య చిత్తారి సోమన్న ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా అనంతగిరి నాగన్న, గంధసిరి శ్రీ పాల్ లు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గాడి పెల్లి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జంపాల చక్రధర్ తదితరులు ఉన్నారు.



# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

## - నీటమునిగిన పంట పొలాలు

## - ఆందోళన చెందుతున్న రైతన్నలు

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 01,పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అశ్వాపురం మండల ప్రాంతంలోని అమ్మగారిపల్లి ఆనందపురం గ్రామాలలోని పొలాలని సందర్శించి గోదావరి నీట మునిగిన పత్తి చేలు.. నారుమళ్ళ రైతులతో మాట్లాడి వారికి తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, జాటోతు వెంకన్న, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొడియం బాలరాజు గారు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంపల్ల సిద్ధారెడ్డి,అశ్వాపురం మండల అధ్యక్షులు ఉమ్మ సుధాకర్ రెడ్డి, గోసుల రాములు, జంగిలి వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మండల అధ్యక్షులు బీరక సాయి శ్రీను, ఆసా శ్రీనివాసరావు, ముత్యాల వంశి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న గూడూరు లో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మహబూబాబాద్ (చిన్న గూడూరు) ఆగస్ట్01,నేషనలిస్ట్ వాయిస్.**

టీయూడబ్ల్యూజే (143) సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా,రాష్ట్ర బాధ్యులు మద్దినేని గుట్టయ్య, ఈరగాని బిక్షం, గాడి పెల్లి శేఖర్ హాజరై సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (143) పలువురు నూతన సభ్యుల చేరిక జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు చక్రధర్ కాశయ్య, శ్రీనివాస్, శ్రీ పాల్, ఉపేందర్,సాంబయ్య,నాగన్న, సోమన్న చందులాల్,తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

మండల కేంద్రంలో రైతు వేదికలో శనివారం లబ్ధిదారులకు తాసిల్దార్ శ్రీనివాస్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 48 కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయప్ప గౌడ, సర్పంచ్లు నాగేంద్ర,మోనేష్, వెంకటేష్, సంతోష్ పాటిల్, పల్లె సురేష్, ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అసత్య ఆరోపణలతో నాయకుడి ప్రతిష్ట తగ్గించలేరు

- రాజకియంగా ఎదుర్కొలేకబురద పూసే ప్రయత్నలా...
- ఏజెన్సీ ఏరియాలో దమ్మున్న నాయకుడు రేగా...
- పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రేగన్న...
- అసత్య ఆరోపణలతో ప్రజలనుండి రేగా ను విడదీయలేరు...
- రేగా వెంటే జనమంత...
- మాజీ యం పి టి సి కందుల దుర్గ భవాని, బి ఆర్ యస్ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు.

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 01, పినపాక ప్రతినిధి.

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున, మాజీ ఎంపిటిసి కందుల దుర్గ భవాని దంపతులు తీవ్రంగా ఖండించారు. శనివారం అశ్వాపురం లో వారు మీడియా తో మాట్లాడుతూ పినపాక ఏజెన్సీ ని అభివృద్ధి పదం లోకి తీసుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ను రాజకీయాంగా ఎదుర్కొలేక ప్రభుత్వం కావాలని కుట్ర పన్ని లైంగిక వేధింపుల అక్రమ కేసు పెట్టారని వారు అన్నారు. ఒక పక్క ఆ అమ్మాయి తనకేమి తెలియదని, తన పేరును ఎలా వాడుకున్నారో అర్థం కావడం లేదని మీడియా ముందు చెప్తున్నారని..దానిని బట్టే ఇది కావాలని చేసిన కుట్ర కేసు అని అన్నారు. అక్రమ కేసులకు రేగా కాంతారావు బయపడరని, సమర్ధ వంతంగా ఎదుర్కొంటారని ధీమా వ్యక్తం చేసారు.. అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, గుండాల, భూర్గంపాడు మండలలో ఆయన వేసిన రోడ్లు, పాఠశాల ల బిల్డింగ్ లు, అంగన్వాడీ బిల్డింగులు, ఎన్నో గిరిజన, గిరిజనేతర గ్రామాల వాగులపై నిర్మించిన బ్రిడ్జి లు, నవోదయ పాఠశాల ఏర్పాటు, ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి లిస్ట్ చాలా ఉందని, అందుకే ఆయన ప్రజల మనిషి అయ్యారన్నారు.. ప్రజల గుండెల్లో నిలిచిన రేగన్న ను ప్రజలకు దూరం చేయాలన్న దుర్బుద్ధి తో ఇటువంటి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. రేగా కాంతారావు పై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామ్మన్నారు.



# మహిళలను అడ్డుపెట్టుకుని చెత్త రాజకీయాలు మానుకోండి

- రేగా ను లక్ష్యంగా చేసుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు..
- రాజకీయ కక్షతో పాల్తూ కేసులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని...
- బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 01, పినపాక ప్రతినిధి.



అశ్వాపురం:మహిళలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి కోసం చెత్త రాజకీయాలకు పాల్పడటం సరికాదని, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాజకీయ కక్షసాధింపులో భాగమేనని బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మండిపడ్డారు.ఒక గిరిజన నాయకుడి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహ రించడం బాధ్యతాయుతమైన రాజకీ యాలకు ఏమాత్రం తగదన్నారు. దర్యాప్తు పూర్తికాక ముందే ఎవరినైనా దోషిగా చిత్రీకరించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక అబద్ధపు ప్రచారాలు, అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలతో కొందరు క్షణిక ఆనందం పొందవచ్చేమో గానీ, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, నిజానిజాలను గుర్తించే తీర్పు ప్రజలదేనని స్పష్టం చేశారు."మా నాయకుడు రేగా అంటే నిప్పు. ఆ నిప్పును చేత్తో పట్టుకోవాలని ప్రయత్నిస్తే కాలేది మీ చేతులే. జాగ్రత్తగా రాజకీయాలు చేయండి. వ్యక్తిత్వ హననానికి పాల్పడకుండా ప్రజా సమస్యలపై చర్చించండి" అంటూ గద్దల రామకృష్ణ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేసినా ప్రజల్లో తమ నాయకత్వానికి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గదని, రాజకీయ కక్షతో చేసే ప్రతి ప్రయత్నానికీ ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# బోనాల వేడుకకు ముస్తాబవుతున్న రాల్లగూడ అమ్మవారి దేవాలయం

మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

శంషాబాద్. ఆగస్టు 1. నేషనలిస్ట్ వాయిస్



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ లోని రాల్లగూడ బస్తీలో వెలసిన అమ్మవారి దేవాలయం వద్ద బోనాల వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు సాంప్రదాయ ప్రకారం అనాదిగా జరుపుకుంటున్న అతి ముఖ్యమైన పండుగలు బోనాల పండుగ ప్రధానమైనది. పిల్లా పాప చిన్న పెద్ద ఊరు వాడ అందరూ కలిసి జరుపుకునే బోనాల వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించడానికి మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బండి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం ఉదయం అమ్మవారి దేవాలయంలో అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. సాయంత్రం గ్రామంలో పులిహోర బండి ఊరేగింపు నిర్వహించనున్నట్లు భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న తల్లి దశదినకర్మలో పలువురి నివాళి

నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఆగస్టు 1

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న (కస్తాల) తల్లి దశదినకర్మ కార్యక్రమం శనివారం నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకన్నను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మునుగోడు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,పాల్వాయి స్రవంతి,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,మునగాల నారాయణరావు,ఆదిరెడ్డి గుర్రం వెంకటరెడ్డి, చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,నలపరా సతీష్,ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నర్కుడ గ్రామంలో ఘనంగా వనమహోత్సవం నిర్వహణ ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

శంషాబాద్ . ఆగస్టు 1 . నేషనలిస్ట్ వాయిస్ .

ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలను నాటి హరిత తెలంగాణ ఏర్పాటుకు కృషి చేయాలని నాకు కూడా గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేసి, గ్రామ ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు."ఒక్కొక్కరం ఒక మొక్క నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడదాం" అనే సందేశంతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.



# వరి వద్దు ఆరుతడి పంటలే ముద్దు

నేషనలిస్ట్ వాయిస్ టౌన్ రిపోర్టర్ యాద మారుతి ఆగస్టు 1

మున్సిపల్ పరిధిలోనీ పెద్దూర్ గ్రామం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ సందీప్ మాట్లాడుతూ నిన్న మొన్న కురిసిన తేలికపాటి వర్షానికి రైతు సోదరులు వరి నాట్లు వేసే దిశక వెళ్తున్నారు వున్నా తేలికపాటి వర్షపు నీటికి వరి వేసినట్లు ఐతే చివరి దశలో నీరు అందక అధికంగా నష్టపోవలసి వస్తుంది చివరి దశలో అనగా (వరి గింజ పాలుపోసుకొని గింజ గట్టి పడే సమయం) నీరు ఇవ్వకుంటే పంటకాలం మొత్తం పెట్టిన పెట్టుబడి నష్టపోవలసి వస్తుంది. అంతే కాకుండా ఇప్పుడు పడిన వర్షానికి ఒక ఎకరానికి వరి పంట వేయకుండా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు అనగా కంది, పెసర, మినిము, జొన్న, సజ్జ, రాగులు, కొర్రలు వంటి పంటలు 3 ఎకరాల వరకు పండించవచ్చు ఎవరికైన రైతు సోదరలకు కంది విత్తనాలు అవసరం అయితే మండల వ్యవసాయ కార్యాలయంలో 25% సబ్సిడీ లో అందుబాటులో వున్నాయి దయచేసి రైతులు వినియెగించుకోగలరు ఈ కార్యక్రమంలో గ్రాజా అధ్యక్షులు జీల కిషన్, వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి బి రాజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు




# సనాతన ధర్మమే మన జీవన విధానం

## - బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ

కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్




ప్రాచీన భారత నాగరికతలోని సనాతన ధర్మమే మన జీవన విధానమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా 7వ అనుగ్రహంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేశ్వర శర్మ ప్రవచనం చేస్తూ బ్రహ్మ దేవుడు చెప్పడం వల్ల దీనికి బ్రహ్మ మహాపురాణం అనే పేరు వచ్చిందన్నారు. సనాతన వంశాల ఇతివృత్తాన్ని, భాగవతంలో కొన్ని ఘట్టాలను వ్యాస భగవానులు 132 అధ్యాయాల రూపంలో ఈ బ్రహ్మపురాణం ద్వారా మన జాతికి అందించారన్నారు. బ్రహ్మ లోకంలో జరిగిన చర్చలో బ్రహ్మదేవుడు వివరించిన ఈ జ్ఞానాన్ని వ్యాస భగవానులు అనుగ్రహించగా, సూతమహర్షి శౌనకాది మహామునులకు తెలియజేసిన విధానమే ఈ పురాణమన్నారు. మానవ జీవన విధానానికి అవసరమైన జ్ఞానాన్ని అందించేవే అష్టాదశ మహా పురాణాలని మహేశ్వరశర్మ వివరించారు. మొదట సనాతన ధర్మ ప్రచార సమితి శాశ్వత సభ్యులు పుల్లూరి గోపాలకృష్ణమూర్తి, ఎల్లంకి శ్రీధర్ దంపతులు గురు వందనం చేయగా, సమితి సాంస్కృతిక కార్యదర్శి భోగ శ్రీధర్ గురు పరిచయం చేశారు. కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారామ్, పురాణ కమిటీ చైర్మన్ & పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, వైశ్య సంఘ కార్యదర్శి చౌదరి సూర్యకాంత్, కోశాధికారి ఎలిమి బుచ్చన్న, నిర్వాహకులు చిదురాల నారాయణ, మంచాల రాజలింగం, దొంతుల సుందర వరదరాజన్, గుండేటి భృగుమహర్షి, ఓటారి చిన్న రాజన్న, రుద్ర సుధాకర్, ఎనుగందుల రాజేంద్రప్రసాద్, శక్కరి సతీష్, ఎలగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆశీజెల ఆల్ఫ్రెడ్ వేములవాడ పట్టణంలోని పలు ఆసుపత్రులను. డయాగ్నస్టిక్ స్కానింగ్ సెంటర్ లను తనిఖీ చేయడం జరిగింది. ఇందులో హాస్పిటల్ లో వారు అంధించే సేవలకు తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా ప్రదర్శించాలని అంతేకాకుండా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రముగా వుండాలని , ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, బయో మెడికల్ వేస్ట్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ లు, ఆసుపత్రి లో పనిచేసే డాక్టర్లు పేర్లను బోర్డు పైన ప్రదర్శించాలని, సిబ్బంది కి సంభందిచ్చిన సర్టిఫికట్ లను విధిగా తనికి అధికారులకు చూపించాలని ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని ఆయన పేరుకొన్నారు. స్కానింగ్ సెంటర్లలో గర్భిణులకు సేవలు అందించే సమయంలో ్రాజూచీణు చట్టం నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం పూర్తిగా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. సంబంధిత రికార్డులు పూర్తిస్థాయిలో నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పెరుకొంటూ, అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ –ఖీ ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం–ఖీ లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు.రెండు డయాగ్నస్టిక్ సెంటర్ లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిని గుర్తించి వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది.ఇట్టి తనికీ ల కార్యక్రమంలో సెక్షన్ ఇంచార్జ మహేష్ తదితరులు పాల్గొన్నారు



# నాదల్ల సంజీవ్ ఆధ్వర్యంలో ఊపిరి తిత్తుల క్యాన్సర్ దినోత్సవం

## క్యాన్సర్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా గోంగూర వెంకటేశ్వర్లు

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 01

శనివారం ఖమ్మం నగరం సారధి నగర్ ఎఫ్ సి ఐ గోదాం నందు ఎఫ్ సి ఐ డివిజనల్ మేనేజర్ సంతోష్ కుమార్ మరియు మేనేజర్ జనరల్ శ్రీమతి ఆకుల సుజిత, మేనేజర్ మూవ్ మెంట్ నాథల్ల సంజీవ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత, భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు. గోంగూర వెంకటేశ్వర్లు మరియు శ్రీ రక్ష హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. షేక్ ఏడుకొండలు హాజరై, ఎఫ్ సీ ఐ సిబ్బందికి మరియు కార్మికులకు ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలు, కారణాలు, నివారణ మార్గాలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి విపులంగా అవగాహన కల్పించారు. అలాగే ధూమపానం మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. ప్రజల్లో క్యాన్సర్ అవగాహన పెంపొందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఏజి–×× జనరల్ షేక్ షారుక్ గారు, ఏజి–×× డిపో సమరసింహా రెడ్డి , గజ్జెల శ్రీనివాస్ , గంజర్ల శ్రీకాంత్ , అరుణ్ కుమార్ , మణికాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మధురానగర్ లో బోనాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేను కోరిన నిర్వాహకులు

**శంషాబాద్. ఆగస్టు 1. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ పట్టణంలోని మధుర నగర్ బస్తీలో బోనాల వేడుకల కోసం పోచమ్మ తల్లి దేవాలయం ముస్తాబయింది. బోనాల వేడుకలకు హాజరుకావాలని నిర్వాహకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి ఆహ్వానించారు. ఆదివారం మధురానగర్ లో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను శనివారం కలిసి విన్నవించారు. ఆయనను కలిసిన వారిలో బోనాల నిర్వాహక కమిటీ సభ్యులు ముద్ద మల్లారెడ్డి, తోటరాములు ముదిరాజ్, చేవెళ్ల ప్రసాద్ మల్ రెడ్డి దేవేందర్ రెడ్డి, ఈదుల నరసింహ గౌడ్, తోట విటల్ ముదిరాజ్, నామ చంద్రశేఖర్ గుప్తా, దండు రవి తదితరులు ఉన్నారు.



# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అమోఘం

## లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా అధ్యక్షులు కొండమీది లవ కుమార్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఆగస్టు 1**

ప్రతినెల 35 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు లయన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవా ఆధ్వర్యంలో 32 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అఫ్ చండూరు సేవా అధ్యక్షులు లయన్ కొండమీది లవ కుమార్ హాజరై,వారు మాట్లాడుతూ మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన సమాజానికి ఏదో ఒక సేవ చేయాలనే కోరికతో,సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు గాంధీజీ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి చేస్తున్న సేవలు అభినందనీయమని, స్ఫూర్తిదాయకమని తెలిపారు. మానవత్వానికి చేసే సేవ చాలా గొప్పదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఫౌండేషన్ల సేవలు విస్తృతం కావాలని ఆకాంక్షించారు. 32 నెలలుగా ప్రతినెల 1వ తేదీన ఇంత మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించడం అనేది అమోఘమైన విషయమని కొనియాడారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని,రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ కోశాధికారి రాపోలు జగదీశ్వర్,ఎంజెఎఫ్ కొత్తపాటి సతీష్,సంగు జానయ్య,ఏనుగు వెంకట్ రెడ్డి,పర్సనబోయిన రాజీవ్,సుర్గి



శ్రీకాంత్, రాపోలు సాక్షిత్,చెరువెల్లి అభినవ్ కశ్యప్, దొంతరబోయిన శివ,చాడ అజయ్,గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జానీ,బుషిపాక యాదగిరి,బోడ సాయిరాం, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో ఎస్ కె ట్రేడర్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

### - ఖమ్మం ప్రజలను ఆకట్టుకుంటున్న ఎగ్జిబిషన్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 01**

ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్ లో ఎస్ కె ట్రేడర్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వినోదపు రైడ్‌లు జెయింట్ వీల్, బ్రేక్ డాన్స్ మరియు కొలంబస్ వంటి సరదా కార్యకలాపాలు మరియు రైడ్‌లు కుటుంబాలు మరియు పిల్లలకు అనుకూలంగా ఉంటాయి. ఫుడ్ కోర్టులు అనేక స్థానిక ఆహార మరియు చిరుతిండి దుకాణాలు. షాపింగ్ స్టాల్స్ లో గృహ వంటగది సామాగ్రి దుస్తులు బొమ్మలు మరియు ఫ్యాషన్ ఆభరణాలను విక్రయించే అనేక రకాల విక్రేతలు అందుబాటులో ఉంటాయని ఆగస్టు నెల మొత్తం ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులో నిర్వాహకులు జానకి రామయ్య తెలిపారు.



# కమలాపూర్ అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవాలి- ఎంపీడీవో బాబు

**నేషనలిస్ట్ వాయిస్ కమలాపూర్:**

ఊరు కోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్య పరిరక్షణ చర్యలు, మొక్కలు నాటే కార్యక్రమాలతో కమలాపూర్ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అన్నారు. స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా కమలాపూర్ గ్రామ పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో 15 వ వారం ఊరు కోసం ఒక్క రోజు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలక మండలి, సిబ్బంది, వైద్యులు, వైద్య శాఖ సిబ్బందితో కలిసి ఎంపీడీవో కమలాపూర్ జనజ (ప్రభుత్వ ఆస్పత్రి) ఆవరణలో శ్రమదానంలో పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, గడ్డి శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కమలాపూర్ గ్రామపంచాయతీ పాలకమండలి ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి శనివారం శ్రమదానం చేస్తూ గ్రామాన్ని బాగు చేసుకోవడంతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. గ్రామాల్లో జనాభాకు సరిపడా సిబ్బంది లేకపోవడం నిధుల గురక కారణంగా వారిశుధ్యం పేర్కొన్న నేపథ్యంలో ఇలా గ్రామస్తులు భాగస్వాములను చేసి వారిశుధ్య పరిరక్షణ చర్యలు చేపట్టడం శుభసూచకం అన్నారు. కమలాపూర్ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవడంతో పాటు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తింపు తెచ్చుకునే అంతవరకు అందరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. హాస్పిటల్ సూపరిండెంట్ చందు నాయక్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకమండలి సభ్యులు శ్రమదానంతో శుభ్రం చేయడం సంతోషంగా ఉంది ఇంతకాలం పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రమై పిచ్చి మొక్కలు తొలగించడంతో ఆసుపత్రి ఆవరణ చాలా శుభ్రంగా మారింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం మంచి పరిణామం అన్నారు. సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల శ్రమ విలువను గ్రామస్తులకు తెలియజే సి గ్రామస్తులను పారిశుధ్య పరిరక్షణ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యాలు చేయడమే ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి నాగరాజు, వాటి సభ్యులు ఎండబెల్లి మల్లారెడ్డి, ఆవునూరి తిరుపతి, పుల్ల ఐలయ్య, నాయకులు అశోక్, నోటం సంపత్, తుమ్మ రాజేష్, గంధసిరి బిక్షపతి, బైరీ రాజేష్ పచ్చిమట్ల కుమారస్వామి, చేనుమల్ల రంజిత్, వైద్యులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 1**

హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్ తుకారాంజీ గారికి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి.పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె శనివారం స్వాగతం పలికారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి.లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి.మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి చారి, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.



# సెప్టెంబర్ 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ యువజన ప్రదర్శన బహిరంగ సభ

## రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయండి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 01.**

యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో జరిగే రాష్ట్ర 3వ మహా సభలను, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్ పేరబోయిన మహేందర్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తిని లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను పాదుకొల్పడానికి అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సమగ్ర యువజన విధానం కోసం విద్యా వైద్య వ్యాపారాన్ని అరికట్టాలని అవినీతికి వ్యతిరేకంగా యువత పోరాటం చేయాలన్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాటి ఛార్జ్ ప్రజాస్వామ్యంపై దాడి అని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి యువకులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువత ఆందోళన నిరూపించిందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలనీ,సెప్టెంబర్ 8వ తేదీన విద్యా వైద్యం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే యువజన ప్రదర్శన బహిరంగ సభ ను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్ష ,కార్యదర్శులు ఎండి అంజద్,అల్లంశెట్టి వెంకటేష్,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్,పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య,ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు భాషబోయిన నరేందర్, సహాయ కార్యదర్శులు శ్రీరామోజు నవీన్,తాళ్లపల్లి రాజేష్,కాలె మల్లేష్ , మారుపాక జ్ఞానేశ్వర్,సామ గణేష్ రెడ్డి,మర్రిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు




# గ్రామ అభివృద్ధి కి మంత్రి ని కలిసిన అఖిల పక్ష నాయకులు

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

మండలంలోని కున్సి గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అఖిలపక్ష నాయకులు శనివారం హైదరాబాద్ లో పశుసంవర్ధక, మత్స్య పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నెలకొన్న పలు తీవ్రమైన సమస్యలపై మంత్రి కి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలోని 1, 6, 7, 9 మరియు 10వ వార్డులలో అత్యవసరంగా నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా 60 కెఎల్ సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ మంజూరు చేసీ తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న పాత స్తంభాల స్థానంలో 50 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలన్నారు గ్రామంలోని నిరుపేదల కోసం అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కోనేరు పునర్నిర్మాణం, కళ్యాణ మంటప నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్ని మంత్రిని కోరారు. కున్సి గ్రామం దిగువ ప్రాంతంలో ఉండటం వల్ల వర్షాకాలంలో ఇళ్లు నీట మునుగుతున్నాయి. దీని నివారణకు లాల్ సాబ్ నుండి చెక్ పోస్ట్ వరకు ఊరు అలుగు నుండి బక్లెట్ చెరువు వరకు ప్రధాన వరద నీటి కాలువలు నిర్మించాలని, గ్రామ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకలి సురేష్, ఉప సర్పంచ్ ఉప్పరి రమేష్, గ్రామ పెద్దలు సోమ శేఖర గౌడ్,రామ్‌చందర్, కిరప్ప, నాగిరెడ్డి, శరణప్ప, మహాదేవ్, నాగేంద్రప్ప, రామలింగప్ప, విజయ్ భాస్కర్, నల్లె నర్సప్ప, నీలకంఠ రావు, శరణప్ప, చంద్రశేఖర్, కిరప్ప, నగప్ప, బీరప్ప, భీమ్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



# 70 వ తిరునక్షత్ర ప్రయుక్త శ్రీ రామ హృదయం

### శ్రీ రాముని మదిలో నింపండి.శ్రీ రాముని మది లో చేరండి.

### శ్రీ కాంతా చార్యులు. వికాస తరంగిణి తొర్రూరు.

**తొర్రూరు ఆగస్టు 01 ( నేషనలిస్ట్ వాయిస్ )**

దేశ ప్రజల కోసం వికాస తరంగిణి చిన జీయర్ స్వామి ఆశీస్సుల తో లోక కళ్యాణం,కోసం,ఆయురారోగ్యాల కోసం, శ్రీరాముల వారి ఆశీస్సుల కోసం తలపెట్టిన కార్యక్రమం కోసం ఏ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో కలశం ఏర్పాటు చేయనైనది. ఆకాశంలో భక్తులు అక్షింతలు వేసి సమర్పించినచో కవి శ్రీరాముల వారి ప్రసాదం కోసం,ఉపయోగించబడతాయని, పార్టీ కాలశాన్ని తోరూర్ మండలంలోని అన్ని గ్రామాలలో వికాస తరంగనీ, ఆధ్వర్యం లో ఊరు రా ప్రచారం చేస్తామా ని, ఈ మహత్కార్యాన్ని అందరూ,ఉపయోగించుకోవాలని శ్రీ వెంకటేశ్వర స్వామి తొర్రూర్ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు భక్తులకు తెలియజేశారు.



# యాచారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంబాల ఆంజనేయులు

**యాచారం, 01 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా యాచారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి గా పంబాల ఆంజనేయులు ఆలంపల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో వివిధ ప్రింట్ మీడియా విలేకర్లు సమావేశం సీనియర్ జర్నలిస్టు మకపల్లి శ్రీనివాస్ నమస్తే తెలంగాణ జర్నలిస్టు మడ్డి యాదగిరి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మకపల్లి శ్రీనివాస్, అధ్యక్షులుగా పంబాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా ఆలంపల్లి రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎట్టి లక్ష్మణ్, గుండె రాఘవేందర్, కోశాధికారి గా మడ్డి యాదగిరి, ప్రచార కార్యదర్శి గా నరేందర్ రెడ్డీ, సహాయ కార్యదర్శి గా రామ్ చందర్, నరేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో విశ్వాసంతో బాధ్యత అప్పగించిన జర్నలిస్టు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషిచేస్తూ సమన్వయం తో సమిష్టిగా పనిచేస్తునన్నారు. జర్నలిస్టుల విధులు బాధ్యతలకు కట్టుబడి ఉంటూ కృషి చేస్తానని తెలిపారు.



# భూమి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు పోగొట్టుకున్న వ్యాపారి

## - దొరికితే అప్పగించాలని విజ్ఞప్తి - తగిన పారితోషికం అందజేస్తామని ప్రకటన

**సుల్తానాబాద్, ఆగస్టు-01నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణానికి చెందిన ఎలిగేటి రమేష్ తండ్రి:రాజేశం, వృత్తిరీత్యా వ్యాపారి, తనకు చెందిన భూమి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రమాదవశాత్తు పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, 1526/2015 డాక్యుమెంట్ నంబర్‌కు సంబంధించిన భూమి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలను తీసుకుని సుల్తానాబాద్ బస్టాండ్ ప్రాంతం నుంచి శాస్త్రినగర్ వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపడినట్లు గుర్తించారు. గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత పత్రాలు కనిపించకపోవడంతో తిరిగి అదే మార్గంలో వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. భూమికి సంబంధించిన ఈ ఒరిజినల్ పత్రాలు అత్యంత విలువైనవని, వాటి ద్వారా భూ యాజమాన్యానికి సంబంధించిన అన్ని వివరాలు నమోదై ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పత్రాలు ఎవరికైనా దొరికితే వాటిని తమకు అప్పగించి సహకరించాలని ప్రజలను కోరారు. పత్రాలను భద్రంగా తిరిగి అందజేసే వారికి తగిన పారితోషికం అందజేయనున్నట్లు ఎలిగేటి రమేష్ ప్రకటించారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు, వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, బస్టాండ్ పరిసర ప్రాంతాల ప్రజలు సహకరించి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూమి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఎవరికైనా లభించినా లేదా వాటి గురించి ఏదైనా సమాచారం తెలిసినా వెంటనే ఎలిగేటి రమేష్‌ను సంప్రదించి అందజేయాలని ఆయన కోరారు. ప్రజల సహకారంతో విలువైన పత్రాలు తిరిగి లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు..





# పెద్ది స్వప్నను పరామర్శించిన ఎంపీ డా. కడియం కావ్య

**నర్సంపేట పట్టణం ఆగస్టు01,నేషనలిస్ట్ వాయిస్.**

వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శనివారం నల్లబెల్లి మండలంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహానికి చేరుకున్న ఆమె, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. సుదర్శన్ రెడ్డి ప్రజాసేవ, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని దివంగత నాయకుడికి ఘనంగా నివాళులర్పించారు.



# పంట మార్పిడిపై డప్పులు వాయిస్తూ రైతులకు అవగాహన - వ్యవసాయ అధికారి కే.రాజు

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,ఆగస్టు 1.**

రైతుల్లో పంటల వైవిధ్యం (క్రాప్ డైవర్సిఫికేషన్)పట్ల అవగాహన కల్పించేందుకు బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి కే.రాజు వినూత్న ప్రచారం చేపట్టారు. బయ్యారం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట మార్పిడిపై వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులతో కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ డప్పు కొడుతూ జానపద పాటల ద్వారా పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు సులువుగా వివరించారు. ఒకే పంటను వరుసగా సాగు చేయడం వల్ల నేల సారం తగ్గిపోతుందని,వరి,మొక్కజొన్న పంటల్లో అధికంగా యూరియా వినియోగించడం వల్ల నేల నాణ్యత దెబ్బతినడంతో పాటు సాగు ఖర్చులు పెరిగే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు. పంట మార్పిడిని పాటించడం,సమతుల్యంగా ఎరువులు వినియోగించడం ద్వారా నేల సారం మెరుగుపడి,అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు హాజరై వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తామన్నారు.



# 7వ వార్డులో విస్తృతంగా ఫాగింగ్ నిర్వహణ - సీజనల్ వ్యాధుల నివారణకు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ ప్రత్యేక చర్యలు

**సుల్తానాబాద్, ఆగస్టు-01నేషనలిస్ట్ వాయిస్**

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో దోమల నివారణకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఏడవ వార్డు పరిధిలో విస్తృతంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో వార్డులోని అన్ని వీధుల్లో ఫాగింగ్ చేపట్టించారు.

వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు..



# ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు ఆగస్టు 7 చివరి తేదీ

## ప్రిన్సిపల్ మదన్‌మోహన్




**నాగర్ కర్నూల్ ఆగస్టు 01, నేషనలిస్ట్ వాయిస్**

నాగర్‌కర్నూల్ : డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు ఆగస్టు 7 చివరి తేదీ అని ప్రిన్సిపల్ మదన్‌మోహన్, అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రం సమన్వయకర్త అంజయ్య తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులతో పాటు ఐటీఐ లేదా ఏదైనా రెండేళ్ల డిప్లొమా కోర్సు పూర్తిచేసిన వారు కూడా వెంటనే డిగ్రీలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఓపెన్ డిగ్రీ విద్యకు రెగ్యులర్ డిగ్రీతో సమాన గుర్తింపు, అవకాశాలు ఉన్నాయని, ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా చదువును మధ్యలో నిలిపివేసిన వారు, గృహిణులు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని డిగ్రీలో చేరాలని సూచించారు. అలాగే సెకండ్ ఇయర్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు తప్పనిసరిగా అడ్మిషన్ ఫీజు చెల్లించాలని, లేకపోతే ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అడ్మిషన్ కోసం నేరుగా కళాశాలలో సంప్రదించాలని, విద్యార్థుల సౌకర్యార్థం ఆదివారం కూడా కళాశాల తెరిచి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 73829 29779, 94918 77502 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# నర్సింగ్ ఆఫీసర్ ల సస్పెన్షన్ ఎత్తివేయాలి

## - లేకుంటే విధులను బహిష్కరిస్తాం

## సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గా లోకేశ్వరి

**నేషనలిస్ట్ వాయిస్ కమలాపూర్**

బన్సువాడ ఏరియా ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితం ఇటీవల ఐదుగురు బాలింతలు అస్వస్థతకు గురైన విషయంలో నర్సింగ్ ఆఫీసర్ లను నేరుగా సస్పెన్షన్ చేయడం దుర్మార్గం అని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గా లోకేశ్వరి అన్నారు. శనివారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. నిరసన తెలుపుతున్న నర్సింగ్ ఆఫీసర్ లకు సూపరింటెండెంట్ డాక్టర్ చందు నాయక్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా దుర్గా లోకేశ్వరి మాట్లాడుతూ బాలింతల కేసు విషయంలో నర్సింగ్ ఆఫీసర్ లను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నామన్నారు. సిబ్బంది వల్ల ఏదైనా తప్పు జరిగితే ముందుగా మెమో ఇవ్వాలి గాని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో నర్సింగ్ వృత్తికి రావాలంటేనే భయపడే పరిస్థితి నీ ఉన్నతాధికారులు తీసుకువస్తున్నారనియు ఆగ్రహం వ్యక్తం చేశారు. సస్పెన్షన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవి,అపర్ణ,స్వప్న,ప్రణీత,స్నేహ,వరుణ్ మాధవ్,ప్రవణ్య నర్సింగ్ ఆఫీసర్ లు స్వప్న, నెబ్లా,సరిత,సుమన్, షీబా,అనిత కుమారి,అనిత,కళ్యాణి, బ్యూలా సులోచన,రజిత, ఫార్మసిస్ట్ సుశ్రిత, జూనియర్ అసిస్టెంట్ శివ కార్తీక్,ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో పురాతన శివాలయం.. భక్తుల్లో ఆందోళన

**శంకరపట్నం,ఆగస్ట్ 1( నేషనలిస్ట్ వాయిస్)**

: మండల కేంద్రంలోని కేశవపట్నం పురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం కాలగర్భంలో క్రమంగా దెబ్బతింటూ ప్రస్తుతం ప్రమాదకర స్థితికి చేరుకుంది. ఆలయ పైకప్పు పెచ్చులూడిపోగా, ఇనుప చువ్వలు తుప్పుపట్టి బయటకు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆలయ పైభాగం నుంచి గర్భగుడిలోకి వర్షపు నీరు కారుతోంది. గోడలను స్వల్పంగా తాకినా మట్టి, సున్నం రాలిపోతుండటంతో నిర్మాణం బలహీనపడిందని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆలయానికి వచ్చే భక్తులు భయాందోళనల మధ్యే దర్శనాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఎప్పుడు ఏ భాగం కూలిపోతుందోనన్న భయంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పురాతన వారసత్వంగా నిలిచిన ఈ శివాలయాన్ని పరిరక్షించేందుకు దేవాదాయ శాఖ అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని భక్తులు, గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలయ పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.




# పెండింగ్ లో ఉన్న సాగునీటి పనులు పూర్తి చేస్తాం

## గత ప్రభుత్వ కాలంలో సాగునీటి అవసరాలు పట్టించుకొని నాయకులు..

## స్తంభంపల్లి చెరువును పరిశీలించిన మంత్రి అడ్లూరి

**వెల్గటూర్ ఆగస్టు01 (నేషనలిస్ట్ వాయిస్)**





ధర్మపురి నియోజకవర్గ గోదావరి పక్కనే ఉన్నప్పటికీ గత ప్రభుత్వ కాలంలో రైతులకు అవసరమైన సాగునీటి పనులను పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభం పల్లి గ్రామంలోని చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ధర్మపురి నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు ఉపయోగపడే సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని అన్నారు. నియోజకవర్గంలో కీలకమైన రోళ్ళ వాగు ప్రాజెక్టు అంచనాలు పెంచి ప్రాజెక్టు పూర్తి చేయకుండా వదిలేశారని అన్నారు. అక్కపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తున్నామని అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి 2027 జనవరి 27 వరకు నీటిని ఎత్తిపోస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్తంభంపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు స్థంభంపల్లి చెరువు మత్తడి మరమ్మత్తు, తుముల వెడల్పు మరమ్మతుకు రూ. 5 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. గొల్లపల్లి మండలంలోని యశ్వంతరావుపేట చెరువు పూడికతీత పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మేడారం రిజర్వాయర్ నుండి ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. బొమ్మరెడ్డిపల్లి కొత్తపల్లి వరకు కాల్వ పనులు పూర్తి చేస్తామని నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, సర్పంచులు బుపల్లి రాజయ్య, బిళ్ళకురి తిరుపతి, కుస లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ తిరుపతి, కోటిలింగాల దేవాలయ చైర్మన్ పుదారి రమేష్, ఉప సర్పంచ్ గంగారాజం,మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, సందీప్ రెడ్డి,శ్రీకాంత్ రావు, గుమ్ముల వెంకటేష్,కిరీటి,నరేష్,శేషి, శివ కుమార్ ,పవన్, శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నేడు “మూన్ లైట్ ఫ్యామిలీ ధాబా“ ఘన ప్రారంభం

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 1:**

ఖమ్మం నగరంలో కుటుంబ సభ్యులతో కలిసి రుచికరమైన భోజనాన్ని ఆస్వాదించేందుకు మరో కొత్త రెస్టారెంట్ అందుబాటులోకి వచ్చింది. “మూన్ లైట్ ఫ్యామిలీ ధాబా“ను శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, కుటుంబ సభ్యులకు అనువైన ఆతిథ్యాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రత్యేక రుచులతో కూడిన వెజ్, నాన్-వెజ్ వంటకాలతో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా ధాబాను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వ్యాపార వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. మూన్ లైట్ ఫ్యామిలీ ధాబా, బిహైండ్ సిటీ సెంట్రల్ కేఫ్, శ్రీ శ్రీ సర్కిల్ సమీపంలో, నేషనల్ మార్ట్ దగ్గర, ఖమ్మం



# నేడు 16వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మునుగోడు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/మునుగోడు మండలం ఆగస్టు 1**




కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ ప్రజల కోసం 16వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం కానుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన 15 విడతల ఉచిత కంటి వైద్య శిబిరాలకు హాజరై వివిధ కారణాల వల్ల ఆపరేషన్ చేయించుకోలేకపోయిన వారితో పాటు, ప్రస్తుతం కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ శిబిరం మరో మంచి అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. 50 సంవత్సరాల పైబడిన వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు,మొబైల్ ఫోన్ నంబర్ వివరాలు,గతంలో వాడుతున్న మందులను వెంట తీసుకురావాలని సూచించారు. శిబిరంలో పరీక్షల అనంతరం కంటి శుక్లాల (క్యాటరాక్ట్) ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించిన రోగులను వెంటనే హైదరాబాద్‌కు తరలించి ఉచితంగా శస్త్రచికిత్స చేయించి తిరిగి స్వగ్రామాలకు చేర్చే ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ అవకాశాన్ని మునుగోడు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# అదుపుతప్పిన స్కూటీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

**శంకరపట్నం,ఆగస్ట్ 1( నేషనలిస్ట్ వాయిస్) :**



మండలంలోని కొత్తగట్టు గ్రామ శివారులో జేసీఎం ఫంక్షన్ హాల్ ఎదుట శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్కూటీ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. చింతకుంట గ్రామానికి చెందిన భుక్య రాములు (55) వ్యక్తిగత పనిమీద స్కూటీపై నర్సంపేటలో నివసిస్తున్న తన కుమార్తె ఇంటికి బయలుదేరారు. కొత్తగట్టు జేసీఎం ఫంక్షన్ హాల్ ఎదుటికి రాగానే ఒక్కసారిగా స్కూటీ అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. ప్రమాదంలో రాములు రోడ్డుపై బలంగా పడిపోవడంతో తలకు, చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఆయనకు సాయం చేసి 108 అత్యవసర అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 అత్యవసర వైద్య సిబ్బంది కొద్ది సేపటికే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాములు చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. ప్రమాదానికి స్కూటీ అదుపుతప్పడమే కారణమని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనతో కొంతసేపు ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు అప్రమత్తమై క్షతగాత్రుడిని సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో మరింత ప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# ప్రపంచ ఆటో ఆవిర్భావ దినోత్సవము

**తొర్రూరు ఆగస్టు01( నేషనలిస్ట్ వాయిస్ )**

ప్రపంచ ఆటో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నల మాస సాయి పిలుపు మేరకు రక్షణ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తొర్రూరు బస్టాండ్ ముందు ఆటోయూనియన్,అధ్యక్షులు మంగళపెల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టబోయే ఎలక్ట్రిక్ ఆటోలు ఆటో డ్రైవర్ కుటుంబాలను ఆలోచించి వారికి అన్ని విధాలఆదుకొని,ప్రవేశపెట్టబోయే ఎలక్ట్రిక్ ఆటో ల ను ఆటో తోలుకొని బతికే ఆటో డ్రైవర్లకు అవకాశం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మంగళపెల్లి ప్రసాద్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి నరేష్ కార్యదర్శి నడిగడ్డ సదానందం, కంభంపాటి దినేష్ కే కుమార్ వెంకన్న సిహెచ్ యాకన్న మేకల యాకయ్య సిహెచ్ మల్లేష్ ఉపేందర్ శ్రీను సంతోష్ ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఆటో ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడం జరిగింది.



# శంకరపట్నంలో ఆరు అంగన్వాడీ టీచర్ పోస్టులు

### ప్రభుత్వం నియామకాలకు గ్రీన్‌సిగ్నల్.. దరఖాస్తులకు మహిళలు సిద్ధం

**శంకరపట్నం,ఆగస్ట్ 1( నేషనలిస్ట్ వాయిస్) :**

మండలంలోని నిరుద్యోగ మహిళలకు శుభవార్త. చాలా కాలంగా ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ప్రభుత్వం ఇటీవల నియామకాల కోసం ఉత్తర్వులు జారీ చేయడంతో అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తుల ప్రక్రియపై ఆసక్తి కనబరుస్తున్నారు. శంకరపట్నం మండల పరిధిలో మొత్తం ఆరు అంగన్వాడీ టీచర్ పోస్టులు భర్తీ కానున్నాయి. ఇందులో కరీంపేటలో రెండు పోస్టులు, లింగాపూర్, ఇప్పలపల్లి, మెట్టుపల్లి, కేశవపట్నం గ్రామాల్లో ఒక్కో పోస్టు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీతో ఆయా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మరింత మెరుగుపడనుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న స్థానిక మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. అధికారిక నోటిఫికేషన్ విడుదలైన వెంటనే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండటంతో అభ్యర్థుల్లో ఉత్సాహం నెలకొంది. అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, ఎంపిక విధానం తదితర వివరాలను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న అధికారిక నోటిఫికేషన్‌లో వెల్లడించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి త్వరితగతిన పోస్టులను భర్తీ చేయనున్నట్లు సమాచారం.



# ఖానాపూర్ మండలంలో వార్షిక విద్యా ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలి ఎంపీడీఓ , ఎంఈఓ

**నర్సంపేట పట్టణం, ఆగస్టు01.నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని అన్ని పాఠశాలల్లో వార్షిక విద్యా ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. శనివారం ఖానాపూర్ ఎంపీడీఓ కాన్ఫరెన్స్ హాల్‌లో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాలల వార్షిక ప్రణాళిక అమలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పాఠశాల ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, వార్షిక ప్రణాళికలో నిర్దేశించిన కార్యక్రమాలు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా తరగతి గదిలో స్పష్టమైన ఫలితాలు కనిపించేలా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల మౌలిక వసతులపై సమగ్ర సమాచారం సేకరణ ఈ సమావేశంలో మండలంలోని పాఠశాలలకు అవసరమైన సివిల్ వర్క్సకు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయుల నుంచి ప్రత్యేక ప్రొఫార్మా ద్వారా సేకరించారు. పాఠశాల భూముల ఆక్రమణలు, ప్రహరీ గోడలు మరియు వాటి మరమ్మతులు, బాలబాలికలు/జఘాచీ మరుగుదొడ్లు, తరగతి గదులు, విద్యుత్ దీపాలు, సీలింగ్ ఫ్యాన్లు, కంప్యూటర్లు, ఆటస్థలాలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (×ఖీం), మధ్యాహ్న భోజన పథకం కిచెన్ షెడ్లు, తాగునీటి వసతి, మిషన్ భగీరథ కనెక్షన్ తదితర అంశాలపై వివరాలు తీసుకున్నారు. సేకరించిన వివరాల ఆధారంగా పాఠశాలల వారీగా అత్యవసరంగా చేపట్టాల్సిన సివిల్ పనులు, మరమ్మతులు, అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మెరుగైన



విద్యా వాతావరణం కల్పించేందుకు విద్యా ప్రమాణాల పెంపుతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి కూడా సమాంతరంగా జరగాలని సమావేశంలో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ అధ్యక్షత వహించారు. ఎంపీడీఓ గారు మాట్లాడుతూ మండలంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపీడీఓ ఖానాపూర్ - అద్వైత , ఎంఈఓ ఖానాపూర్ చరణ్ సింగ్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు కుమారస్వామి , శ్రీదేవి, భద్రయ్య లతో పాటు అన్ని పాఠశాల హెడ్మాస్టర్లు పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం అనుమతి లేని సభలు, ర్యాలీలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి, ఐపీఎస్

ఆగస్టు 1 నుంచి 31 వరకు జిల్లాలో "30 పోలీస్ యాక్ట్-1861" అమలులి

ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు, భారీ సమావేశాలకు అనుమతి లేదులి

ప్రజల సహకారంతోనే ప్రశాంత వాతావరణం సాధ్యం నిబంధనలు తప్పనిసరి

శాంతియుత వనపర్తి నిర్మాణానికి పోలీసు శాఖతో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి, ఆగస్టు -01: జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగించడం, ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం, అవాంఛనీయ సంఘటనలను ముందస్తుగా నివారించడం లక్ష్యంగా ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 వరకు "30 పోలీస్ యాక్ట్-1861" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న ఎలాంటి కార్యక్రమమైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు, భారీ స్థాయి సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, "30 పోలీస్ యాక్ట్" నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల భద్రత, ప్రశాంతత మరియు సామాజిక శాంతిని పరిరక్షించడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఏ సంస్థ, సంఘం లేదా వ్యక్తి బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినట్లయితే సంబంధిత పోలీసు అధికారులను ముందుగానే సంప్రదించి అనుమతి పొందాలని సూచించారు. చట్టాలను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల సహకారంతోనే జిల్లాలో ప్రశాంత వాతావరణాన్ని మరింత బలోపేతం చేయగలమని ఎస్పీ తెలిపారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సర్పంచు నుంచే వచ్చా ప్రజా సమస్యలు తెలుసు

### నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించేది లేదు

### ఆస్తులు కాదు.. పిల్లలకు ఉన్నత విద్యను అందించండి

### ఏయీ ఎంఈఓ లకు మెమోలు జారీ చేయాలని ఆదేశాలు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

శనివారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రేవల్లి, ఏదుల మండల సర్వసభ్య సమావేశాల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయం, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖల పనితీరుపై విస్తృతంగా సమీక్షించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులే ప్రత్యక్షంగా సభ దృష్టికి తీసుకొస్తున్నారని, అందువల్ల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రైతులకు యూరియాకొరత లేకుండా చూడాలి యూరియా పంపిణీలో ఆన్‌లైన్ సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే పరిష్కారం చూపాలని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు అవసరమైన సమయంలో రైతులకు యూరియా, ఎరువులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలు ఫార్మ్ పాండ్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన చేపట్టాలి ఎల్నినో వంటి పరిస్థితులను అధిగమించాలంటే ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో ఇంకుడు గుంతలు, ఫార్మ్ పాండ్లు నిర్మించుకోవాలని సూచించారు భూగర్భ జలాల సంరక్షణకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని, ఈ కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యే శాశ్వత ఆస్తి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అత్యంత ప్రాధాన్యంతో అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి అత్యాధునిక సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఆస్తులు కాదు... పిల్లలకు అందించే ఉన్నత విద్యే జీవితాంతం నిలిచే సంపద అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ రంగంలో రూ.180 కోట్ల అభివృద్ధి పనులు వనపర్తి నియోజకవర్గంలో గత 30 నెలల్లో విద్యుత్ శాఖ ద్వారా రూ.140 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మరో రూ.40 కోట్ల పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ నిధులు సాధించిన నియోజకవర్గాల్లో



వనపర్తి మూడో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పూర్తి సహకారం అందించాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆదేశించారు. మట్టి, ఇసుక తరలింపులో ఎలాంటి ఆంక్షలు విధించవద్దని స్పష్టం చేశారు ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రమే నిర్మాణానికి అనుమతి పత్రంగా పరిగణించి అన్ని శాఖలు సహకరించాలని సూచించారు. మిషన్ భగీరథపై తీవ్ర విమర్శలు గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసినప్పటికీ నేటికీ గ్రామాల్లో తాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు ఇప్పటికీ పాత బోర్లు, పైప్‌లైన్ల ద్వారానే అనేక గ్రామాలకు తాగునీరు అందుతోందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ప్రజలకు కాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వానికి "కమిషన్ భగీరథ"గా మిగిలిపోయిందని విమర్శించారు. భూభారతితో రైతుల భూ సమస్యలకు వేగవంతమైన పరిష్కారం ధరణి పోర్టల్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి ద్వారా భూ సమస్యలను వేగంగా పరిష్కరిస్తోందని తెలిపారు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారుపశువైద్య సేవలు గ్రామస్థాయిలోఅందుబాటులో ఉండాలి పశువైద్య అధికారులు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండి పశువులకు అవసరమైన వైద్యం, మందులు, గడ్డి విత్తనాలు సకాలంలో అందించాలని సూచించారు 45 రోజులకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు గైర్హాజరైన అధికారులపై చర్యలుప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి 45 రోజులకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే తెలిపారు సమావేశాలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరయ్యే లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై మెమోలు జారీ చేసి అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సమావేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈ ఎంఈఓ లపై మెమోలు జారీ చేయాలని కూడా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలం మార్కెట్ యార్డ్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు సత్యశీలారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 5న సర్పంచులతో అభివృద్ధి పనుల సమీక్ష

### మండల అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలి: ఎంపీడీవో అనిత

**శంకరపట్నం,ఆగస్ట్ 1( నేషనలిస్ట్ వాయిస్) :**

మండలంలోని గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఈ నెల 5వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనిత తెలిపారు. ఉదయం 11.30 గంటలకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, ఉపాధి హామీ పనులు, హరితహారం, గ్రామపంచాయతీల పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు నిర్ణీత సమయానికి అవసరమైన వివరాలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు. అలాగే సర్పంచులు తమ గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నివేదికలు, సమస్యలు, ప్రతిపాదనలతో సమావేశానికి హాజరుకావాలని కోరారు. సమావేశంలో తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



# లింగాపూర్‌లో రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం 33 అడుగుల మేర హద్దులు నిర్ణయం.. గ్రామస్తుల్లో హర్షం

**శంకరపట్నం,ఆగస్ట్ 1( నేషనలిస్ట్ వాయిస్) :**



మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి విస్తరణ పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. గ్రామ అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న ఈ పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లుభవనాల (ఆర్అండ్‌బీ) శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా 33 అడుగుల మేర విస్తరణ కోసం సూచికలను ఏర్పాటు చేశారు. రహదారి విస్తరణకు అవసరమైన ప్రాథమిక ప్రక్రియను ప్రారంభించి హద్దులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం విస్తరణ పనులు దశలవారీగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో ప్రధాన రహదారి ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు అత్యవసర సేవల రాకపోకలు సులభతరం అవుతాయని అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధికి ఈ పనులు కీలకమని పేర్కొంటూ, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. రోడ్డు విస్తరణతో గ్రామ సౌందర్యం మెరుగుపడటంతో పాటు భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరుతడి పంటల సాగుతో నష్టాలను తగ్గించుకోవాలి

### - తక్కువ వర్షపాతం దృష్ట్యా రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

**శంకరపట్నం,ఆగస్ట్ 1( నేషనలిస్ట్ వాయిస్) :**



ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ సూచించారు. శంకరపట్నం మండలంలోని ముత్తారం, చింతగుట్ట, కేశవపట్నం, మొలంగూరు, మెట్‌పల్లి గ్రామాల్లో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పెసర, మినుము, కంది, వేరుశనగ, మక్కజొన్న వంటి ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ పంటలు తక్కువ వర్షపాతంలోనూ మెరుగైన దిగుబడులు ఇచ్చే అవకాశముండటంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని వివరించారు. వర్షపు ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ భూముల్లో ఫార్మ్ పాండ్స్, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ద్వారా పంటలకు అవసరమైన సమయంలో నీటిని అందించవచ్చని తెలిపారు. నీటి లభ్యతను పూర్తిగా అంచనా వేసిన తర్వాతే వరి సాగు చేపట్టాలని, లేకుంటే మధ్యలో నీటి కొరత కారణంగా రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకుంటే నష్టాలను తగ్గించడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వెంకటేష్ పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656